

# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి మంగళవారం 23-08-2022 సంపుటి : 04 సంచిక : 06 పేజీలు : 4 వెల : రూ 3-00


# 29న ఏపి కేబినేట్ భేటీ



### ఆరు జిల్లాల్లో భూముల రీ సర్వే

### జగనన్న భూ సర్వేగా నామకరణం

అమరావతి,అగస్టు22 : ఈనెల 29వ తేదీన ఏపీ కేబినెట్ సమావేశం కానుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఈ కేబినెట్ భేటీ జరుగనుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించే అవకాశం ఉంది. ఇటీవల చేపట్టిన అనేక కార్యక్రమాలతో పాటు, పోలవరం తదితర అంశాలను చర్చించనున్నారు. ఇదిలావుంటే ఆరు జిల్లాల్లో భూ రీసర్వే చేపట్టేందుకు జగన్ సర్కార్ నిర్ణయించింది. ఆ మేరకు 2,225 ప్రత్యేక బృందాలను నియమించింది. ఈ ప్రత్యేక బృందాలకు జగనన్న భూ రక్ష సర్వే ఫోర్సెస్‌గా నామకరణం చేశారు. ఈ బృందాలు అల్లూరి సీతారామరాజు, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భూ రీసర్వే చేపట్టనున్నాయి. ఈ జిల్లాల్లో సర్వేకు ఎక్కువ మంది సిబ్బంది అవసరం కావడంతో ఈ బృందాలను నియమించిన ప్రభుత్వం.. పక్క జిల్లాల ఉద్యోగులను సైతం డిప్యూటేషన్‌పై నియమించడం విశేషం. ఒక్కో బృందంలో ఇద్దరు గ్రామ సర్వేయర్లు, ఒక వీఆర్వో, ఒక వీఆర్ఏ నిత్యం 20 నుంచి 30 ఎకరాల్లో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాల్సి ఉంటుంది. రోజుకు 50 వేల ఎకరాలు సర్వే చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటి వరకు ఏ జిల్లా ఉద్యోగులతో ఆ జిల్లాలో సర్వే చేయించారు. సర్వే నిర్వహించిన గ్రామంలో 20 నుంచి 30 మంది సర్వేయర్లు, ఒక వీఆర్వో, ఒక వీఆర్ఏతో కూడిన బృందాన్ని వినియోగించారు. గ్రామంలో క్షేత్రస్థాయి సర్వే పూర్తి చేసిన తర్వాత ఈ బృందాలను మరో గ్రామానికి పంపిస్తారు. పక్క మండలాల్లోని సర్వేయర్లను కూడా వినియోగిస్తున్నారు. ఈ బృందాలు కొన్ని నెలలుగా అవిశ్రాంతంగా రీసర్వేలో నిమగ్నమై ఉండనున్నాయి. రీసర్వేలో కీలకమైన 11,118 మంది గ్రామ సర్వేయర్లను గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా జగన్ ప్రభుత్వం నియమించింది. ఇలాంటి పనులకు ఉపయోగించు కోవాలన్న దూరదృష్టితో ప్రభుత్వం గ్రామానికో సర్వేయ ర్‌ను నియమించినట్లుగా చెప్తున్నారు. అసలింతకీ ఈ రీసర్వే చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రీసర్వే చేయడానికి గల కారణాలు చెప్పిన తర్వాతనే సర్వే బృం దాలు గ్రామాల్లోకి రావాలని వారు పంతంతో ఉన్నారు. అయితే, రీసర్వే ఎప్పటి నుంచి ప్రారంభించేది ఎప్పటి నుంచి అనేది త్వరలో వెల్లడికానున్నది.

# ముగిసిన సీఎం జగన్ ఢిల్లీ పర్యటన



ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ముగిసింది. ఆయన ఢిల్లీ నుంచి గన్నవరం బయల్దేరారు. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్‌తో భేటీ అయిన సీఎం వైఎస్ జగన్.?సుమారు అరగంట పాటు కొనసాగిన భేటీరాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సీఎం జగన్ భేటీమర్యాదపూర్వకంగా రాష్ట్రపతిని కలిసిన సీఎం జగన్‌మధ్యాహ్నం 12:30 గంటలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సీఎం వైఎస్ జగన్ భేటీ కానున్నారు. మధ్యాహ్నం కేంద్ర మంత్రి ఆర్.కే. సింగ్‌తో సీఎం వైఎస్ జగన్ భేటీ కానున్నారు. ఈ భేటీలో భాగంగా తెలంగాణ నుంచి ఏపీకి రావాల్సిన రూ. 6వేల కోట్ల విద్యుత్ బకాయిలపై చర్చించే అవకాశం ఉంది.ప్రధాని మోదీతో సీఎం వైఎస్ జగన్ భేటీ ముగిసింది. ఈ భేటీ సందర్భంగా పోలవరానికి నిధులు ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని ప్రధానిని సీఎం జగన్ కోరారు. నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీని త్వరితగతిన ఇవ్వాలని సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు. అలాగే, ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధాని మోదీతో సీఎం వైఎస్ జగన్ చర్చించారు. పోలవరం, రీసోర్స్ గ్యాప్ కింద నిధులు, విభజన హామీలు, ప్రత్యేక హోదా సహా పలు అంశాలపై ప్రధానికి సీఎం జగన్ వినతి పత్రం అందజేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని సత్వరమే పూర్తిచేయడానికి తగిన సహాయ సహకారాలు అందించాలని ప్రధానిని సీఎం కోరారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రూ.2900 కోట్లు ఖర్చు చేశాము. వీటిని రీయింబర్స్ చేయాలని మోదీని సీఎం జగన్ కోరారు. పోలవరం సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని కోరారు. టెక్నికల్ అడ్వైజర్ కమిటీ నిర్ధారించిన ప్రాజెక్ట్ వ్యయం రూ. 55,548.87 కోట్లకు ఆమోదం తెలిపాలని ప్రధానిని సీఎం జగన్ కోరారు. ఇప్పటి వరకు చేసిన పనులకు 15 రోజుల్లోగా రీయింబర్స్ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రీసోర్స్ గ్యాప్ కింద ఏపీకి రావాల్సిన రూ. 32,625.25 కోట్లు మంజూరు చేయాలని సీఎం జగన్ కోరారు. తెలంగాణ డిస్కంల నుంచి రావాల్సిన బకాయిల అంశాన్ని కూడా ప్రధాని వద్ద సీఎం జగన్ ప్రస్తావించారు.



# దళిత కరుణాకర్ ఆత్మహ్యాతపై చర్య తీసుకోండి

### ఏపి డిజిపికి టిడిపి అధినేత చంద్రబాబు లేఖ



అమరావతి,అగస్టు22 నెల్లూరు జిల్లాలో ఎస్సీ యువకుడి ఆత్మహత్యపై టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీ డీజీపీకి లేఖ రాశారు. ఎస్సీ యువకుడు కరుణాకర్ ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువులో చేపలు పట్టకుండా వైసీపీ నాయ కులు అడ్డుకోవడం, వారి వేధింపులు తాళలేక మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకు న్నాడని వెల్లడించారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణంగా ఉన్నాయని అన్నారు. వైఎస్ జగన్ పాలనలో బలహీనవర్గాలు బలైతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటేనే ఎస్సీలకు రక్షణ ఏర్పడుతుందని అన్నారు. బలహీనవర్గాలు, ఎస్సీలపై రాష్ట్రంలో దాడులు నిత్యకృత్యమయ్యాయని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా కావలిలో కరుణాకర్ అనే ఎస్సీ యువకుడి మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీజీపీకి లేఖ రాశారు. నెల్లూరు జిల్లా కావలిలో కరుణాకర్ అనే ఎస్సీ యువకుడి మృతికి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు డీజీపీకి లేఖ రాశారు. బలహీనవర్గాలు, ఎస్సీలపై రాష్ట్రంలో దాడులు నిత్యకృత్యమయ్యా యని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముసునూరులో చేపల చెరువులు సబ్ లీజుకు తీసుకుని వ్యాపారం చేసుకుంటున్న కరుణాకర్‌ను వైకాపా నేతలు జగదీశ్వరరెడ్డి, సురేశ్‌రెడ్డి చేపలు పట్టుకోనీయకుండా వేధించారని పేర్కొన్నారు. అందుకే కరుణాకర్ లేఖ రాసి ఆత్మహత్య చేసుకున్నాడని వెల్లడించారు. ఎస్సీలపై దాడి చేసిన వారి పట్ల పోలీసుల ఉదాసీనత కారణంగానే నిందితులు బరితెగిస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. వైకాపా నేతల వేధింపులు తాళలేక తీవ్ర మనస్తాపానికి గురైన ఓ దళిత యువకుడు శనివారం ఉ రేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రూ.20 లక్షలు అప్పు చేసి చెరువులో చేపలు పెంచితే, వాటిని పట్టుకోకుండా అడ్డుపడుతున్నారని, తనతోపాటు తన తల్లినీ వేధించారని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. పోలీసులు, మృతుడి కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. కావలి పట్టణం ముసునూరు ఎస్సీకాలనీకి చెందిన దుగ్గిరాల కరుణాకర్(36) చేపల చెరువును సబ్ లీజుకు తీసుకొని మత్స్య వృత్తితో జీవనం సాగిస్తున్నారు. రెండేళ్లుగా వరదలు, వర్షాల కారణంగా చేపలు కొట్టుకుపోవడంతో తీవ్రంగా నష్టపోయాడు. ఈసారి వర్షాలు కురిసేలోపే చేపలు పట్టి విక్రయించాలని భావించగా, ముసునూరుకు చెందిన అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారు. శ్రీశైలం ట్రస్టుబోర్డు సభ్యుడు, వైకాపా సేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి పదేపదే అడ్డుకోవడంతో పాటు గత నెలలో చెరువులో మందు కలపడంతో పెద్దఎత్తున చేపలు మృత్యువాత పడ్డాయి. తీవ్ర ఒత్తిడికి లోనైన కరుణాకర్ అనారోగ్యానికి గురయ్యాడు. ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి సమస్య వివరించేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేదు.

# దేశవ్యాప్తంగా బిజెపి వ్యతిరేక పవనాలు



### బిజెపికి వ్యతిరేకంఆ టిఆర్ఎస్ పోరాడుతోంది

### అందుకే మునుగోడులో మద్దతు ఇచ్చాం

### బిజెపి గూటి నుంచి రాకుంటే జగన్‌పైనా పోరాడుతాం

### సిపిఐ నేత నారాయణ హెచ్చరిక

అమరావతి,అగస్టు22(: దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకత మొదలైందని, ఏపీలో మాత్రం అన్ని పార్టీలు బీజేపీతో అంటకాగుతున్నాయని సీపీఐ నేత నారాయణ విమర్శించారు. మోదీ షేక్ హ్యాండ్ ఇస్తేనే చంద్రబాబు మురిసిపోతున్నారని ఎద్దేవా చేశారు. మునుగోడులో టీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడంపై స్పందించిన నారాయణ.. ఏపీలో పరిస్థితులపై స్పందించారు. టీఆర్ఎస్‌కు సీపీఐకు రాజకీయంగా పెద్ద సంబంధాలు లేకపోయినా.. బీజేపీని అడ్డుకునేందుకే మద్దతు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. చెప్పులు మోసే బండి సంజయ్ బిజెపిలో ఉండడం సిగ్గుచేటన్నారు. అందుకే టీఆర్ఎస్ బీజేపీని ఎదుర్కొంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు బీజేపీని ఎదుర్కొనే పరిస్థితి లేదని ఆయన చెప్పారు. అందుకే మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చిందని స్పష్టత ఇచ్చారు. కేంద్రానికి వ్యతిరేకంగా ఉన్న తొమ్మిది రాష్ట్రాల ప్రభుత్వాలను బీజేపీ కూల్చేసిందని గుర్తుచేశారు. దేశంలో ఎన్‌డీఏ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని, దేశవ్యాప్తంగా బీజేపీ వ్యతిరేక శక్తులను కలిపే పనుల్లో సీపీఐ ఉందని, ఆ క్రమంలోనే టీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్లు వివరించారు. అయితే, దేశంలో బీజేపీయేతర రాష్ట్రాలు ఎన్‌డీఏకు వ్యతిరేకంగా ఉంటుంటే ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని నారాయణ అన్నారు. పవన్ కల్యాణ్ కూడా బీజేపీ గూటిలోనే ఉన్నారన్నారు. విశాల ప్రయోజనాల కోసం బీజేపీని ఏపీలో పార్టీలు వీడి రావాలని కోరారు. బీజేపీతో వైఎస్సార్‌సీపీ అంటకాగితే.. కచ్చితంగా జగన్‌కి వ్యతిరేకంగా పోరాడుతామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎవరైతే ఏపీలో బీజేపీ వ్యతిరేకంగా పోరాడుతారో ఆ పార్టీకి మద్దతు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.రుషికొండలో అక్రమ తవ్వకాలు, నిబంధనల ఉల్లంఘన జరుగుతుందంటూ పరిశీలనకు వెళ్లిన సీపీఐ నేత నారాయణను పోలీసులు అడ్డుకున్నారు. రుషికొండ సందర్శనకు తమకు అనుమతి ఇప్పించాలంటూ నారాయణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టులో విచారణ జరిగింది. అనుమతి కోసం పర్యాటక అభివృద్ధి సంస్థకు దరఖాస్తు చేసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. నారాయణ దరఖాస్తును పరిశీలించి అనుమతి ఇవ్వాలని టూరిజం కార్పొరేషన్‌ను హైకోర్టు ఆదేశించింది.

# గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి హైకోర్టు నోటీసులు



అమరావతి : ఏపీలోని కృష్ణా జిల్లా గన్నవరం వైసీపీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది . గనుల అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ముప్పనేని రవికుమార్ అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశాడు. దీనిపై ఇవాళ విచారించిన కోర్టు వల్లభనేని వంశీతో సహా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, గనులశాఖ అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలోని శ్రీబ్రహ్మయ్య లింగేశ్వరస్వామి దేవాలయం, బ్రహ్మ లింగయ్య చెరువు పరిసరాల్లో గనుల అక్రమ తవ్వకాల్ని అడ్డుకోవాలంటూ దాఖలైన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపింది. ఎమ్మెల్యే వంశీ ఆదేశాలతో వ్యాపారులు మోహన రంగారావు, లక్ష్మణరావు, శేషుకుమార్ గనుల అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నారని వారి నుంచి జరిమానా, సీనరేజి రుసుం వసూలు చేయాలని పిటిషనర్ తరుపు న్యాయవాది కోరారు.బ్రహ్మలింగయ్య చెరువు సమీపంలో సహజసిద్ధంగా పెరిగిన వేల చెట్లనుకూల్చి వేశారని ఆరోపించారు. వీరిపై అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు.

# ఎంపీ రఘురామపై తీవ్ర చర్యలు తీసుకోవద్దు : సుప్రీం ఆదేశం



అమరావతి : నరసాపురం వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామ కృష్ణరాజుపై గచ్చిబౌలి పోలీసులు నమోదు చేసిన కేసుపై ఇవాళ సుప్రీం కోర్టులో విచారణ కొనసాగింది. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌పై ఎలాంటి తీవ్ర చర్యలు తీసుకోవద్దని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వుల వరకు స్టే అమలులో ఉంటుందని స్పష్టం చేసింది.విధులకు ఆటంకం కలిగించడంతో పాటు తమపై దాడి చేశారని ఏపీ పోలీసులు రఘురామ, అతని తనయుడు భరత్, భద్రతా సిబ్బందిపై గిచ్చబౌలి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఏపీలోని వైసీపీ ప్రభుత్వం, ఏపీ సీఎం జగన్‌పై కుట్రపూరితంగా ఆరోపణలకు పాల్పడు తున్న ఉద్దేశంతో ఏపీ పోలీసులు రఘురామను అరెస్టు చేసి విచారించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పోలీసులు తనను ఎక్కడ అరెస్టు చేస్తారేమోనన్న భయంతో ఎంపీ ఏపీకి రాకుండా ఢిల్లీలోనే ఉంటూ ప్రభుత్వంపై విరుచుకు పడుతున్నారు. ఈ సమయంలో అల్లూరి సీతారామ రాజు 125 వ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ తన నియోజకవర్గంలో పర్యటించేందుకు వస్తున్న సందర్భంగా హైదరాబాద్‌కు ఎంపీ రఘురామ చేరుకున్నారు.అయితే తనను అరెస్టు చేసేందుకు వచ్చారేమోనన్న అనుమానంతో ఏపీ పోలీసులపై రఘురామ, అతడి తనయుడు, సెక్యూరిటీ సిబ్బంది చేయిచేసు కున్నారని, విధులకు ఆటంకం కలిగిం చారని సీఆర్‌పీఎఫ్‌కు చెందిన కానిస్టేబుల్, ఏఎస్ఐ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# జూనియర్ ఎన్టీఆర్‌పై కొడాలి నాని సంచలన వ్యాఖ్యలు

అమరావతి : కేంద్ర మంత్రి అమిత్ షా, జూనియర్ ఎన్టీఆర్ మధ్య జరిగిన సమావేశంపై వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. పాన్ ఇండియా స్టార్‌డమ్‌గా ఎదిగిన ఎన్టీఆర్ సేవలను దేశవ్యాప్తంగా ఉపయోగించుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు తాను భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.నిన్న హైదరాబాద్‌లో సమావేశమైన అమిత్ షా, జూనియర్ ఎన్టీఆర్ కలయికపై మీడియా అడిగిన ప్రశ్నలకు కొడాలి నాని స్పందించారు. ప్రధాని మోదీ గాని, కేంద్ర మంత్రి అమిత్ షా గాని ఎదుటి వ్యక్తితో పనిలేనిదే ఒక్క క్షణమైన మాట్లాడరని ఎద్దేవా చేశారు. రెండు రాష్ట్రాల్లో అభిమానులున్న ఎన్టీఆర్‌తో బీజేపీతో బలోపేతం చేసేందుకే సమావేశమైన ఉండవచ్చని అన్నారు. చంద్రబాబును బీజేపీ నమ్మే పరిస్థితుల్లో లేక ఎన్టీఆర్ సేవలను రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశాల కోసం కలిసి ఉంటారని తాన భావిస్తున్నానని తెలిపారు.అమిత్ షా, నటుడు జూనియర్ ఎన్టీఆర్ భేటీపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. వీరిద్దరి సమావేశం రాజకీయాలకు ఏ మాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. సినిమాలకు సంబంధించిన చర్చ మాత్రమే వీరిద్దమరి మధ్య కొనసాగిందని స్పష్టం చేశారు.



# సంపాదకీయం

మంగళవారం 23-08-2022

## విద్యార్థుల ఆత్మహత్యలకు ఫుల్‌స్టాప్‌ఎప్పుడు..

ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలలు, కళాశాలలకు సమాయత్తమవుతారు. విద్యారంగానికి బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించడం లేదు. మౌలిక వసతుల కల్పనలో, మధ్యాహ్న భోజనం అందించడంలో సర్కారు విఫలమవుతున్నది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గురుకుల విద్యాలయాలు కొంత ప్రగతి సాధించినప్పటికీ, వాటికి శాశ్వత భవనాలు లేవు. కేటాయించిన నిధులు అద్దె భవనాలకే సరిపోతున్నాయి. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం వరకు టీచర్ల కొరత ఉండటంతో విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం అవుతున్నారు.అదే సమయంలో పేద, మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు తెచ్చి మరీ ర్యాంకుల పేరిట అబద్ధపు ప్రచారాలు నిర్వహించే కార్పొరేట్ విద్యాసంస్థలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించి కార్పొరేట్ శక్తులు అందినకాడికి దోచుకుంటున్నాయి. జ్ఞాన సముపార్జన లేని, సమాజం పోకడ నేర్పని విష వలయంలో విద్యార్థుల చదువులు కొనసాగుతున్నాయి. కార్పొరేట్‌లో ఎల్‌కేజీ నుంచి డిగ్రీ వరకు చదివించాలంటే దాదాపు ఇరవై ఐదు నుంచి యాభై లక్షల దాకా ఖర్చవుతోంది.అయినప్పటికీ తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి చదివిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చాలా మంది విద్యావేత్తలు ప్రభుత్వ విద్యాసంస్థలకు సమాంతరంగా, లాభాపేక్ష లేకుండా ఎయిడెడ్ విద్యాసంస్థలను నిర్వహించి లక్షల మందికి నామమాత్రపు ఫీజుతో విద్యనందించారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో సామాజిక స్పృహను విస్మరించి, విద్యతో వ్యాపారం చేయడం మొదలెట్టారు. ధనార్జనే ధ్యేయంగా కోట్ల రూపాయల సంపాదనే లక్ష్యంగా కార్పొరేటు సంస్థలు రావడంతో పేదలకు నాణ్యమైన విద్య ప్రశ్నార్థకమైంది. పాఠశాల ఫీజులు ఇంజినీరింగ్, మెడిసిన్ ఫీజుల కంటే ఎక్కువగా ఉంటున్నాయి. స్కూల్ ఫీజు తో పాటు యూనిఫామ్, టై అంటూ విద్యాసంస్థలను కిరాణా దుకాణాలుగా మార్చారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ప్రకారం విద్యాసంస్థలు నెలకొల్పే హక్కు ఉంది. విద్య పేరుతో వ్యాపారం చేస్తే నియంత్రించే హక్కు 19(6) ద్వారా ప్రభుత్వానికి ఉంది. 1982 నాటి ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం సెక్షన్ 20(ం) వ్యక్తిగత హోదాలో విద్యాసంస్థలు నెలకొల్పడాన్ని నిషేధించింది. లాభాపేక్ష లేని సొసైటీలు, ట్రస్టులకు మాత్రమే అవకాశం ఇచ్చింది. 1983 నాటి ఆంధ్రప్రదేశ్ క్యాపిటేషన్ ఫీజు నియంత్రణ చట్టం డొనేషన్లు, అడ్మిషన్ ఫీజులు, వన్ టైం ఫీజులు వసూలు చేయడాన్ని నిషేధించింది. అక్రమంగా అధిక ఫీజులు వసూలు చేస్తే మూడు నుంచి ఏడేళ్ల వరకు కఠిన కారాగార శిక్ష విధించాలని చట్టంలో ఉంది. ఇన్ని పటిష్ట చట్టాలున్నా కార్పొరేట్ కళాశాలలపై ప్రభుత్వ చర్యలు శూన్యం. రాష్ట్రంలో సర్కారు బడులు నిర్లక్ష్యానికి గురయ్యాయని జాతీయ స్థాయిలో నిర్వహించిన అనేక సర్వేలు తేల్చాయి. అన్ని సర్వేలలో తెలంగాణ చివరలో ఉంది. వాటన్నింటిని నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి 'మన ఊరు-మన బడి' అంటూ ప్రవేశపెట్టారు. పాఠశాల విద్యను బలోపేతం చేస్తామని, మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. ఇప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ డ్రస్‌లు అందలేదు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టలేని పరిస్థితులలో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వ అసమర్థతను ఆసరాగా తీసుకుంటున్న కార్పొరేటు కళాశాలలు తన బ్రాంచీలను విస్తరించుకుంటూ కోట్ల రూపాయలు దండుకుంటున్నాయి.గురుకుల, ప్రభుత్వ వసతి గృహాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతు న్నాయి. హాస్టల్ విద్యార్థులు చలికి వణుకుతూ, వానకు తడుస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు సీట్ల రాజకీయానికి తెరలేపి సంక్షేమ పథకాలను నమ్ముకుంటూ ఓట్ల వ్యాపారం చేస్తున్నాయి. సకల జనులు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో విద్యారంగానికి కొఠారీ కమిషన్ ప్రకారం బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయి ంచాలి. వసతి గృహాలు, గురుకులాలు, యూనివర్సిటీలలో సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలి. ప్రైవేటు, కార్పొరే ట్ శక్తుల అధిక ఫీజులను నియంత్రించేలా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి.

## ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యే

ఒంగోలు, ఆగస్టు 22, పార్టీ వారు మరీ చిన్నపిల్లల్లా గొడవపడటం వైసీపీలో ఇటీవలి కాలంలో సర్వసాధారణమైపోయింది.. వైసీపీలో అంతర్గత కుమ్ములాటకు తాజా ఉదాహరణ దర్శి నియోజకవర్గం. ఇక్కడ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు మధ్య ఆధిపత్య పోరు తారా స్థాయికి చేరింది. ఇంటి గృహప్రవేశాల కార్యక్రమాలకు హాజరుగాకపోవడం వంటి పనుల ద్వారా వారి మధ్య విభేదాలు ఏ స్థాయికి చేరుకున్నదీ తెలియజేశారు. సహజంగా సొంత పార్టీలో గాని, ప్రత్యర్థి పార్టీలో నాయకుల్లో రాజకీయంగా మనస్పర్థలు ఉన్నా వారి కుటుంబాల్లో జరిగే కార్యక్రమాలకు అందరినీ ఆహ్వానించటం, ఎదుటి వారు వెళ్లటం జరుగుతుంది. కానీ గత ఏడాదిగా దర్శిలో మద్దిశెట్టి, బూచేపల్లి మాత్రం ఆ విధంగా వ్యవహరించటం లేదు. ఎమ్మెల్యే మద్దిశెట్టి గృహప్రవేశానికి వెంకాయమ్మ కాని శివప్రసాద్‌రెడ్డి గాని హాజరు కాలేదు. ఇటు బూచే పల్లి గృహప్రవేశానికి మద్దిశెట్టి గాని ఆయన సోదరులు కాని రాలేదు. పైగా రాష్ట్ర నాయకుల రాకపోకల్లో కూడా వ్య త్యాసం కనిపిం చింది. జిల్లాలోని ఉన్నతాధికారులు ఈ తలనొప్పి మనకెందుకులే అని రెండు చోట్లకు వెళ్లలేదు. అలాగే కొందరు వైసీపీ నేతలు కూడా అదే పంథా అనుసరించారు.దీనికి తోడు బూచేపల్లి ఆహ్వానం మేరకు సీఎం చీమకుర్తి రానుండటం బూచేపల్లి వర్గంలో జోరును పెంచింది. మరోవైపు మద్ది శెట్టి కూడా మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. మద్దిశెట్టి గృహప్రవేశానికి ముఖ్యఅతిధిగా వారి సామాజికవర్గానికి చెందిన విద్యాశాఖ మంత్రి బొత్సా సత్య నారాయణ ఒక్కరు మాత్రమే హాజరయ్యారు. బూచేపల్లి గృహప్రవేశానికి మాజీమంత్రి, పార్టీ నేత బాలినేనితో పాటు జగన్ ప్రత్యేకంగా ప్రోత్సహించే బైరెడ్డి సిద్ధార్థరెడ్డి హాజరుకావటం విశేషం. కారణాలు ఏమైనా బూచేపల్లి కార్య క్రమంలోనే ముఖ్య నాయ కులు, అధికారులు ఎక్కువగా కనపడ్డారు. ఎమ్మెల్యే గృహప్రవేశానికి వెళ్లలేకపోయిన బాలినేని ఆ తర్వాత వెళ్లి వచ్చేందుకు ప్రయత్నించగా తాను అందుబాటులో లేనని మద్దిశెట్టి చెప్పినట్లు తెలిసింది. ఏది ఏమైనా ఈ రెండు కార్య క్రమాలను పరిశీలిస్తే వైసీపీలోని కాపులు ఎమ్మెల్యే గృహప్రవేశ కార్యక్రమంలో, రెడ్లు అత్యధికులు బూచేపల్లి గృహ ప్రవేశ కార్యక్రమంలో కనిపించారు. బూచేపల్లి ఆహ్వానం మేరకు సీఎం జగన్ 24న చీమకుర్తి రానుండటం ఆయనకు కలిసొచ్చింది.

అయితే చీమకుర్తి ఎస్ఎన్ పాడు నియోజకవర్గంలో ఉండగా దర్శిలో బూచేపల్లి కార్యకర్తల సమావేశం నిర్వహించ టం విశేషం. రెండు రోజుల క్రితం దర్శిలోని ఆయన కొత్త గృహంలో బూచేపల్లి పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జడ్పీ చైర్ పర్సన్ కూడా హాజరయ్యారు. ఎమ్మెల్యే కు ఈ సమావేశం సమాచారం తెలుసో లేదో కూడా తెలియదు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే, ఇన్‌చార్జులదే పూర్తి అధికా రం అనేది వైసీపీ విధానం.అయితే ఇక్కడ అందుకు విరుద్ధంగా బూచేపల్లి సమా వేశం నిర్వహించటం అందునా చీమకుర్తిలో జరి గే సీఎం సభను జయప్రదం చేయమని కోరడం విశేషం. తద్వారా అటు దర్శిలో ఇటు చీమకుర్తి ప్రాంతంలో బూచే పల్లి కుటుంబం పట్టు నిరూపించుకునే లక్ష్యంతో ఆయన ఉన్నట్లు తేటతెల్లమైంది. ఇది పార్టీ నిబంధలనకు విరుద్ధమని ఎమ్మెల్యే ఇప్పటికే అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అంతేకాక బూచేపల్లి వర్గీయులను దెబ్బతీసే ఎత్తుగడలకు కూడా ఆయన సిద్ధమయ్యారు. ఎంపీపీ, జడ్పీటీసీ కురిచేడు మండలం కల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే నిర్వహిం చా రు. ఆ కార్యక్రమానికి ఎంపీపీ, జడ్పీటీసీలు ఇద్దరూ గైర్హాజరయ్యారు. జడ్పీటీసీ తొలి నుంచి బూచేపల్లి వర్గీయుడే. అయితే ఎమ్మె ల్యే మద్దిశెట్టి సామాజికవర్గానికి చెందిన ఎంపీపీ కూడా రాకపోవటం విశేషం. ఎంపీపీ కోటేశ్వరమ్మ, ఆమె పక్షాన రాజకీయం చేసే చంద్రశేఖర్‌రావులు ఎమ్మెల్యే వర్గానికి చెందిన వారు. నిన్న మొన్నటివరకు ఎమ్మెల్యే తోటి ఉన్నవారు బూచేపల్లి గృహ ప్రవే శా నికి హాజరవ్వటం అందరి దృష్టిని ఆకర్షించింది.ఆ విషయంపై ఎమ్మెల్యే కూడా ఎంపీపీని పార్టీ నాయకుడు చంద్ర శేఖర్ రావును మందలించటమే కాక దూరంగా ఉండమని పరోక్షంగా సంకేతాలు పంపినట్లు తెలిసింది. అలాగే వారికి గడప గడపకు సమాచారం ఇవ్వలేదంటున్నారు. ఇటు బూచేపల్లి కూడా జనసమీకరణ పేరుతో ఏర్పాటుచేసే సమావేశాలకు ఎమ్మెల్యే కు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. ఏది ఏమైనా బూచేపల్లితో సన్నిహితంగా ఉండేవారికి చెక్ పెడుతున్న సంకే తాన్ని మద్దిశెట్టి ఇచ్చేశారు. దీంతో ఇటు మద్దిశెట్టి అటు బూచేపల్లి రాజకీయంగా ఢీ అంటే ఢీ అనుకునేందుకు సిద్ధమైనట్లు తేట తెల్లమవుతుంది

## అతీగతీ లేకుండా సమీక్షలు

విజయవాడ, ఆగస్టు 22,విద్య, సంక్షేమ పథకాల విషయంలోనైనా, పార్టీ కార్యక్రమాల విషయంలోనైనా ఆఖరికి నియోజకవర్గ సమీక్షల విషయంలోనైనా సరే అదే పంథా. ఎలాంటి మినహాయింపులూ ఉండవు. గడపగడపకూ అంటూ ఆర్భాటంగా ప్రారంభించిన కార్యక్రమం ఇప్పుడు అతీగతీ లేకుండా పోయినా దానికి సీఎం జగన్ ఇసుమంతైనా పట్టించుకోవడం లేదు.అసలు చాలా మంది ఈ కార్యక్రమం కోసం తమ ఇంటి గడప కూడా దాటలేదన్న ఆరోపణలు ఉన్నా పట్టించుకోవడం లేదు. మొదట్లో మాత్రం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో చురుకుగా పాలు పంచుకోవడం లేదంటూ ఎమ్మెల్యేలపై చ్రుబుభ్రులాడిన జగన్ ఆ తరువాత తత్వం బోధపడి మౌనం వహించారు. మంత్రుల సామాజిక న్యాయభేరి యాత్ర వైఫల్యంపై కూడా జగన్ అంతే నాన్ సీరియస్ గా ఉన్నారు. ఇక ఎమ్మెల్యేలతోనూ, మంత్రులతోనూ లాభం లేదు అంటూ తానే స్వయంగా నడుంబిగించి ప్రారంభించిన నియోజకవర్గాల సమీక్షల వ్యవహారం కూడా అంతే ఆర్భాటంగా ప్రారంభించి ఓ రెండు నియోజకవర్గాల సమీక్ష నిర్వహించేసి చేతులు దులిపేసుకున్నారు. నియోజకవర్గాల సమీక్షలలో తన పాలన గురించి పొగడ్తలు లేకపోవడం.. కార్యకర్తల నుంచి కూడా సమస్యల పరిష్కారం కోసం వినతులు వెల్లువెత్తడంతో ఆయన ఇక ఆ కార్యక్రమానికీ మంగళం పాడేశారు. స్వోత్కర్ష, పర నింద ఆయన స్టైల్. అలాగే తన వద్దకు వచ్చే వారు కూడా విపక్షాలపై విమర్శలు గుప్పించి, తననూ తన పాలననూ పొగడ్తలతో ముంచెత్తితే ఆయన అంగీకరిస్తారు. అందుకు భిన్నంగా సమస్యల ప్రస్తావన తీసుకు వస్తే మాత్రం వారిని దూరం పెడతారని పార్టీ శ్రేణులే చెబుతున్నాయి. బాలినేని వంటి వారు పార్టీ విషయంలో అంటీముట్టనట్టుగా వ్యవహరించడానికి కారణం వారు సమస్యలను ప్రస్తావించి అధినేత ఆగ్రహానికి గురి కావడమేనంటున్నారు. ఇక జగన్ కేబినెట్ లో సీనియర్ మంత్రులకు ఉక్కపోతకు కారణం కూడా అదేనంటున్నారు. బొత్స సత్యనారాయణ వంటి సీనియర్లు తన రాజకీయ అనుభవంతో క్షేత్ర స్థాయిలో సమస్యలను ప్రస్తావించేందుకు చేసే ప్రయత్నాలు అధినేతకు రుచించడం లేదని గ్రహించి సైలెంట్ అయిపోయారు.ఇక ఎమ్మెల్యేల పరిస్థితీ అంతే జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్ళ పైబడిన కాలంలో కనీసం ఒక్కసారి కూడా సీఎంను కలవని ఎమ్మెల్యేల సంఖ్య అధికంగా ఉందంటే అతిశయోక్తి కాదు. నియోజకవర్గ సమీక్షల పేర కార్యకర్తలతో జగన్ భేటీ అవుతారని వారంతా ఎంతో సంతోషించారు. కానీ కుప్పం, రాజాం నియోజకవర్గాల సమీక్షతోనే ఆ కార్యక్రమానికి జగన్ మంగళం పాడేయడంతో కార్యకర్తలు ఉసూరు మన్నారు. క్షేత్ర స్థాయిలో నేతలను ప్రజలు నిలదీస్తున్న సమస్యల విషయం సమీక్షల్లో కార్యకర్తలు ఎక్కడ ప్రస్తావిస్తారో.. వారు ప్రస్తావించిన అంశాలే ఎక్కడ హై లైట్ అవుతాయోనన్న జంకే జగన్ సమీక్షలకు మంగళం పాడేయడానికి కారణంగా పార్టీ శ్రేణులే చెప్పుకుంటున్నాయి. జగన్ వచ్చే ఎన్నికలలో 175 అవుటాఫ్ 175 విన్ గ్యారంటీ అని చెబుతుంటే.. సమీక్షలకు హాజరైన వారు మాత్రం గుంతల రోడ్లు, పథకాల్లో కోత, లబ్దిదారులు సైతం వ్యక్తం చేస్తున్న ఆగ్రహం ఇవే ప్రస్తావిస్తున్న పరిస్థితి.ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో సమీక్షలు కూడా లేకుండా తమ అధినేత సైలంట్ గా ఉండటం పట్ల కార్యకర్తలలో అసంతృప్తి వ్యక్తమౌతున్నది. సమస్యలను అడ్రస్ చేయకుండా ఎన్నికలలో ప్రజలను ఓట్లడిగేందుకు ఎలా వెళ్లగలమని వారు స్థానిక నేతలను నిలదీస్తున్నారు. స్థానిక నేతలూ ఏం చేయలేని పరిస్థితి.

## గ్రాడ్యుయేట్ ఓటర్లపై వైసీపీ దృష్టి

విశాఖపట్టణం, ఆగస్టు 22,ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై అప్పుడే కొత్త అంచనాలు మొదలయ్యాయా? తాజా ఈక్వేషన్లతో ప్రధాన ప్రతిపక్షం అడకత్తెరలో పడిందా? అభ్యర్థుల ఎంపికలో కీలకం కాబోతున్న సమీకరణాలేంటి? ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఆసక్తిగా మారుతున్నాయి. అధికార వైసీపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. ఎన్నికల ప్రచారం ప్రారంభించేసింది కూడా. పెద్ద ఎత్తున ఓటర్ల నమోదు చేయించాలనేది వైసీపీ ఆలోచన. గత ఎన్నికల్లో మొత్తం లక్షా 55 వేల 993 మంది ఓటర్లు నమోదైతే.. 69 పాయింట్ 7 శాతమే పోలయ్యాయి. అప్పట్లో టీడీపీ మద్దతుతో బీజేపీ నేత మాధవ్ 5 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఈ దఫా ఓటర్ల సంఖ్యను కనీసం 30 శాతం పెంచాలని.. అలా పెరిగిన ఓటర్లు వైసీపీని బలపరిచేలా జాగ్రత్త పడాలని ఆదేశాలు వెళ్లాయట. ప్రైవేట్, ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో ఓటర్లను వెతికి పట్టుకునే పనిని ఎమ్మెల్యేలకు అప్పగించారు. ఉద్యోగులు, టీచర్ల సంఘాలతోనూ సంప్రదింపులు జరుగుతున్నాయి. దీంతో టీడీపీ సైతం పోటీకి దిగడం అనివార్యమని భావించింది. అభ్యర్థుల అంశంపై కొన్ని పేర్లు చర్చకు వచ్చాయి. ఇదే సమయంలో బీజేపీ నుంచి తిరిగిపోటీకి మాధవ్ సిద్ధమని ప్రకటించారు. వీళ్లకు తోడు ఖఆఈ నుంచి లెఫ్ట్ అభ్యర్థి బరిలో ఉంటారని భావించారు. ఇంతలో ఏమైందో ఏమో.. సడెన్‌గా బీజేపీ, టీడీపీలు స్పీడ్ తగ్గించేశాయి. కొత్త చర్చకు ఆస్కారం కల్పించాయి.ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలతో టీడీపీలో వైఖరిలో మార్పు వచ్చిందని చెబుతున్నారు. సిట్టింగ్ స్థానం కావడంతో బీజేపీకి లోపాయికారీగా మద్దతిచ్చే అంశంపై టీడీపీ సీరియస్‌గా వర్కవుట్ చేస్తోందనే ప్రచారం మొదలైంది. అందుకే అభ్యర్థి అంశంలో తొందరపడరాదని టీడీపీ అధిష్ఠానం నిర్ణయించినట్టు తెలుస్తోంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవడమే మంచిదనే అభిప్రాయంలో టీడీపీ సీనియర్లు ఉన్నారట. ఇప్పటికే జనసేన, బీజేపీ పొత్తులో ఉన్నాయి. అంతర్గతంగా టీడీపీ మద్దతు కూడగడితే వర్కవుట్ అవుతుందనే లెక్కల్లో ఉన్నారట.ఇక్కడ ఇంకో తిరకాసు ఉందట. బీజేపీలోనూ అభ్యర్థి విషయంలో అంతర్మథనం మొదలైందని టాక్. ఎమ్మెల్సీ మాధవ్‌కే మళ్లీ ఛాన్స్ ఇవ్వడమా లేక వైసీపీ బ్రాహ్మణ అభ్యర్థిని ప్రకటించినందున అదే సామాజికవర్గం నుంచి ఎవరి పేరైనా పరిశీలించడమా అనే చర్చ సాగుతున్నట్టు సమాచారం. అభ్యర్థి ఎవరైనా టీడీపీ, జనసేన మద్దతు కూడగట్టినా ఓటర్లు ఎంత వరకు సహకరిస్తారనేది మరో ప్రశ్న. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రైవేటీకరణ విధానాలు ఇబ్బందులు తెచ్చిపెడతాయనే ఆందోళన కమలనాథుల్లో ఉందట. ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, ఒఎఱ లో పెట్టుబడుల ఉపసంహరణ, బ్యాంకుల విలీనం ప్రభావం పడుతుందని సందేహిస్తున్నారట. గత ఎన్నికల్లోనే ఈ విభాగాలకు చెందిన ఓటర్లు 20 వేల వరకు ఉన్నారని అంచనా. ఇక టీచర్లు, గ్రాడ్యుయేట్లు ఎలా స్పందిస్తారనే అనుమానాలు ఉన్నాయట. పీడీఎఫ్‌కు ఈ కేటగిరి నుంచి బలమైన మద్దతు లభించే వీలుంది.2017లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఓఒఅ బరిలో 30 మంది ఉండగా.. పోటీ మాత్రం ప్రధాన అభ్యర్థుల మధ్యే సాగింది. ఖఆఈ న ఉంచి అజశర్మ, బీజేపీ-టీడీపీ నుంచి మాధవ్ పోటీ చేశారు. ఈ సారి మాత్రం వైసీపీ, పీడీఎఫ్ మధ్య పోటీ ఉంటుందనే చర్చ జరుగుతోంది. మరి.. మారిన అంచనాలు.. సమీకరణాలు ఎన్నికలు దగ్గర పడేకొద్దీ ఇంకెలా మారతాయో చూడాలి.

## పోలవరం నిర్మాణం పూర్తి సీఎం జగన్ కే సాధ్యం

ఏలూరు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు. ఏలూరులోని 2.15 కోట్ల ప్రపంచ బ్యాంక్ నిధులతో నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు ద్వారా నిర్మించిన గ్రౌండ్ వాటర్ ఆడిట్ డేటా సెంటర్ ను ఏలూరు ఎం పి కోటగిరి శ్రీధర్, మాజీ ఉపముఖ్యమంత్రి ఆళ్లనాని తో కలిసి మంత్రి అంబటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కాపర్ డ్యాం కట్టకుండా డయా ఫ్రామ్ వాల్ నిర్మించి తప్పిదం చేసిందన్నారు. కేంద్రప్రభుత్వం నిర్మించాల్సిన జాతీయ ప్రాజెక్టు పోలవరంను చంద్రబాబు ప్రభుత్వం నిర్మిస్తానని తెలిపిందని గుర్తు చేశారు. 2018 కల్లా పూర్తిచేసి ఎన్నికలకెళతానని చంద్రబాబు ప్రగల్బాలు పలికిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో పోలవరం ప్రాజెక్టును నిర్మించి ప్రతి ఎకరాకు నీరందిస్తాం. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వి ప్రసన్న వెంకటేష్, మేయర్ నూర్జహాన్, ఇరిగేషన్ సిబ్బంది, కార్పొరేటర్లు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఢీకొట్టిన బస్సు?ప్రయాణికులకు గాయాలు

కొవ్వూరు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో చెట్టుకు ఢీకొంది. ఘటనలో డ్రైవర్ కు,ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మెరక వీధి సెంటర్లో జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద పోలవరం నుంచి రాజమండ్రి వెళ్తున్న కొవ్వూరు డిపోకు చెందిన బస్సు కు ప్రమాదం జరిగింది. బ్రేకులు ఫెయిల్ కావడంతో డ్రైవర్ చాకచక్యంతో ఎదురుగా ఉన్న ఆటోని తప్పించిపోయి చెట్టును ఢీ కొట్టించారు. ప్రమాదం తృటి లో తప్పింది. బస్సులో 25 మందికాలేజీ విద్యార్థులు, 44 మంది ప్రయాణికులు తో సుమారుగా 69 మంది ఉన్నట్లు సమాచారం. అటుగా వెళుతున్న కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి ప్రయాణికులకు పరామర్శించారు. గాయాలు పాలైన ప్రయాణికుల్ని 108 లో ఆసుపత్రికి తరలించారు.

## ఏటీఎం చోరికి విఫలయత్నం?..

ఇద్దరు నిందితులను పట్టుకున్న కానిస్టేబుల్

నలుగురు నిందితులు పరారీ

గన్నవరం కృష్ణాజిల్లా గన్నవరంలోని అప్సర థియేటర్ సమీపంలో ఏటీఎం చోరీకి విఫలయత్నం జరిగింది. ఆరుగురు దుండగులు ఏటీఎం ధ్వంసం చేసి చోరీకి యత్నించారు. అర్ధరాత్రి గస్తీ తిరుగుతున్ కానిస్టేబుల్ మనిందర్ ఏటీఎం ధ్వంసాన్ని గమనించాడు. దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఆరుగురిలో నలుగురు పరిపోగా ఇద్దరిని చాకచక్యంగా పట్టుకున్నాడు. దుండగులను పట్టుకునే క్రమంలో గాయాలకు గురిచేసినా వదలకుండా పట్టుకున్నాడు. దుండగులు ఓ ఆటోలో వచ్చి చోరీకి యత్నించినట్లు గుర్తించారు. ఆటో వదిలి పారిపోయిన నలుగురి కోసం పోలీ

బానిసత్వన్ని ప్రోత్సహిస్తున్న బీజేపీ

## ఇసుక టిప్పర్ ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

నందిగామ కంచికచర్ల మండలం కీసర బిజెటి కాలేజీ వద్ద టిప్పర్ ను ఆర్టీసీ వెన్నెల బస్సు ఢీకొన్న ఘటనలో లారీ డ్రైవర్ గాయాలు అయ్యాయి. బస్సు విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళుతోంది. బస్సులో 29 ప్రయాణికులు బస్సులో ఉన్న వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇసుక లోడింగ్ చేసుకొని ఒకేసారి టిప్పర్ రోడ్డు మీదకు రావడంతో ప్రమాదం జరిగింది. చికిత్స నిమిత్తం లారీ డ్రైవర్ ని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మితిమీరుతున్న ఫైనానర్ల ఆగడాలు

విజయనగరం, ఆగస్టు 22, (న్యూస్ పల్స్)ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు రోజు రోజుకూ మితిమీరిపోతున్నాయి. ఫోన్ చేసి వేధించడం.. ఇంటికొచ్చి తిట్టడమే కాదు. ఏకంగా నడిరోడ్డుపైనే వాహనాలు ఎత్తుకెళ్తున్నారు ఫైనాన్స్ ఏజెంట్లు. తాజాగా.. విజయనగరం జిల్లా రాజాంలో ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లు రెచ్చిపోయారు. స్కూటీ తీసుకెళ్లొద్దు.. మీ డబ్బులు మీకు ఇచ్చేస్తా.. అని అతను ఎంత వేడుకున్నా.. ఏజెంట్లు అవేమి వినిపించుకోకుండా ద్విచక్రవాహనాన్ని పట్టుకెళ్లారు. ఈ రికవరీ ఏజెంట్స్ వేధింపులు తీవ్రమవుతున్నాయి. రెండు నెలలు ఇఎంఐ కట్టలేదని నడిరోడ్డుపైనే యువకుడిని నిలిపివేశారు. డబ్బులు కట్టాలని వేధించారు. గంట టైమ్ ఇవ్వండి.. బాకీ అమౌంట్ మొత్తం ఇచ్చేస్తా.. అని ఆ కుర్రాడు చెప్పినా వినిపించుకోలేదు. నడిరోడ్డుమీదే అతని దగ్గర ఉన్న బైక్‌ను ఎత్తుకుని వెళ్లిపోయారు రికవరీ ఏజెంట్లు.లలితా బైక్ ఫైనాన్స్ దగ్గర రాజాంకు చెందిన యువకుడు లోన్ తీసుకున్నాడు. మొదట్లో రెగ్యులర్‌గా పేమెంట్ చేసేవాడు. ఇటీవల పనులు సరిగా లేక.. డబ్బులు కట్టలేకపోయాడు. కానీ నడిరోడ్డుపై బండి తీసుకెళ్లడం ఏంటని బాధితుడు ప్రశ్నిస్తున్నాడు.లోన్స్ యాప్స్ అయినా ఫైనాన్స్ కంపెనీలయినా.. ఆర్బీఐ రూల్స్ ప్రకారమే చేయాలి. ప్రభుత్వం, పోలీసులు ఈ విషయంపై వార్నింగ్ ఇస్తూనే ఉన్నాయి. అయినా డోంట్ కేర్ అంటున్నారు. వేధింపులు, దాడులకు పాల్పడుతూ రికవరీ ఏజెంట్లు.. బాధితులను భయాందోళనలకు గురిచేస్తున్నారు.

## పవన్ రోడ్ మ్యాప్...పై చర్చ

విజయవాడ, ఆగస్టు 22, (న్యూస్ పల్స్)జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొత్త రాజకీయాలకు తెరతీసేటట్లే కనిపిస్తుంది. ఏపీ రాజకీయాల్లో కొత్త ట్విస్ట్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లే కనపడుతుంది. బీజేపీతో ఆయన విడాకులివ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలయితే కనిపిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తిరుపతిలో చే?సిన వ్యాఖ్యలు ఇందుకు అద్దం పడుతున్నాయి. ఏపీలో టీడీపీ, వైసీపీతో పొత్తు పెట్టుకోనని చెప్పారు. అంతవరకూ ఒకే. కానీ దేశం, రాష్ట్ర స్థాయిలో తృతీయ ప్రత్యామ్నాయం కావాలని ఆయన కోరుకున్నారు. అంటే దేశంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ, టీడీపీలకు ప్రత్యామ్నాయం కావాలని కోరుకుంటున్నారని అర్థమవుతుంది.దేశంలో బీజేపీ, కాంగ్రెస్ లకు వ్యతిరేకంగా తృతీయ ప్రత్యామ్నాయం కావాలని పవన్ కల్యాణ్ కోరుకోవడమే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. బీజేపీకి త్వరలోనే ఆయన విడాకులు ఇస్తారన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. బీజేపీతో కాలు దువ్వుతున్న కే?సీఆర్ తో ఆయన చేతులు కలిపే అవకాశాలు లేకపోలేదంటున్నారు. విధ్వంసక పాలన కొనసాగుతున్నప్పుడు అవసరమైతే ప్రత్యర్థులతో చేతులతో కలుపుతానని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇందుకు అద్దం పుడుతున్నాయి. ఎవరు ప్రత్యర్థులు.. ఎవరిది విధ్వంసక పాలన అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏపీలో టీడీపీ ప్రత్యర్థి కాదు. వైసీపీ ప్రత్యర్థి అయినా పవన్ ఆ పార్టీతో చేతులు కలిపే అవకాశం లేదు. కాంగ్రెస్ తో చేతులు కలిపి లాభం లేదు. ఇక ప్రత్యర్థి ఎవరు అన్న ప్రశ్న సహజంగా తలెత్తుతుంది. అందుకే కేసీఆర్ తో పవన్ ప్రయాణం చేసేందుకు సిద్ధమయ్యారని సమాచారం. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు కావస్తుండటంతో రెండు రాష్ట్రాల ప్రజల మధ్య పెద్దగా విభేదాలు లేవు. పైగా కేసీఆర్ తో ఏపీ ప్రజలకు కూడా పేచీ లేదు. దీంతో ఆయన టీఆర్ఎస్ పార్టీతో పవన్ కల్యాణ్ పొత్తు పెట్టుకుంటారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ? తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో కొన్ని స్థానాల్లో పోటీ చేస్తానని ప్రకటించడం కూడా ఇందులో ఒక భాగమేనని అంటున్నారు. టీఆర్ఎస్ తో నేరుగా పొత్తు పెట్టుకుని బరిలోకి దిగే సాహసం చేయదలచుకున్నట్లే ఉంది. ఏపీలో టీడీపీతో కలవకపోయినా ఒంటరిగా పోటీ చేసేందుకు కూడా పవన్ మానసికంగా సిద్ధమవుతున్నట్లే తెలిసింది. సీట్లు వచ్చినా రాకపోయినా తృతీయ ప్రత్యామ్నాయంగా ఎదగాలని ఆయన భావిస్తున్నారు. బీజేపీతో వార్ చేస్తున్న కేసీఆర్ అంటే పవన్ కు మొదటి నుంచి ఇష్టమే. ఆ ఇష్టమే ఇప్పుడు రాజకీయంగా సఖ్యతను నెలకొల్పాలని జనసేనాని భావిస్తున్నారు. అందుకే బీజేపీకి కొంతకాలంగా పవన్ కల్యాణ్ దూరంగా ఉంటునానారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మొత్తం మీద పవన్ కల్యాణ్ మాత్రం రాజకీయాలపై ఒక స్పష్టత త్వరలోనే ఇచ్చే అవకాశాలు మాత్రం ఉన్నాయి

# తెలంగాణలో టీడీపీ, బీజేపీ




హైదరాబాద్, ఆగస్టు 22, (న్యూస్ పల్స్)తెలంగాణలో గులాబీ బాస్, సీఎం కేసీఆర్‌కి చెక్ పెట్టి.. అధికారం చేజిక్కించుకునేందుకు కమలనాథులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారా? ఆ క్రమంలో బాబును మోడీ స్వయంగా పలకరించి, ఆప్యాయంగా మాట్లాడారా? శత్రువుకు శ్రుతువు మిత్రుడు అనే లాజిక్‌ను తెరపైకి తీసుకు వచ్చి.. మళ్లీ టీడీపీ అధినేత చంద్రబాబుతో మంత్రాంగం నెరపేందుకు .. కమలం పార్టీ అగ్రనేతలు పావులు కదుపుతున్నారా? అంటే.. రాజకీయ విశ్లేషకులు నుంచి అందుకు అవుననే సమాధానం వస్తోంది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి చంద్రబాబు హాజరయ్యారు. ఈ సమావేశం తర్వాత ప్రదాని మోడీయే స్వయంగా చంద్రబాబు వద్దకు వచ్చి పలకరించడమే కాకుండా పక్కకు తీసుకువెళ్లి కొద్ది సేపు ప్రత్యేకంగా ముచ్చటించారు. ఇది సమావేశానికి హాజరైన ప్రముఖులందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. తెలుగు రాష్ట్రాల్లో అయితే ఈ పరిణామం విస్తృత చర్చకు తెర తీసింది.దాదాపు నాలుగేళ్ల తర్వాత.. వీరిద్దరు ఎదురుపడటం ఇదే ప్రథమం. ఉప్పు నిప్పులా ఉండే ఇరువురూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకోవడం.. ప్రత్యేకంగా ముచ్చటించుకోవడంపై పరిశీలకులు పలు విశ్లేషణలు చేస్తున్నారు. గతంలో

## లోపయికారి ఒప్పందం దిశగా అడుగులు..?

మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంపై అధికార ఫ్యాన్ పార్టీ నాయకులు కర్రలు, రాళ్లతో దాడి చేశారు. అందుకు నిరసనగా చంద్రబాబు ఓ రోజు దీక్ష చేసి.. ఆ తర్వాత ఢిల్లీ వెళ్లి.. ప్రధాని మోదీతోపాటు హోం మంత్రి అమిత్ షాతో భేటీకి ప్రయత్నించారు. కానీ అప్పట్లో చంద్రబాబుకు ఇరువురూ కూడా అప్పాయింట్ మెంట్ ఇవ్వలేదు. దీంతో ఆయన రెండు రోజులు వేచి చూసి .. ఆ తర్వాత వెనుదిరిగారు. ఆ తరువాత కూడా చంద్రబాబు ఢిల్లీ వెళ్లినా.. మోడీ, అమిత్ షాలను కలిసే ప్రయత్నం చేయలేదు.. అలాగే వారు కూడా చంద్రబాబును అంతగా పట్టించుకోనూ లేదు. కానీ ఇటీవల రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి ద్రౌపది ముర్మకు తెలుగుదేశం మద్దతు ప్రకటించడంతో కమలనాథుల మనస్సును చంద్రబాబు మరోసారి గెలుచుకున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు తెలంగాణలో ప్రస్తుతం టీఆర్ఎస్ అధికారంలో ఉంటే.. ఆ అధికారాన్ని హస్త గతం చేసుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. కానీ రాష్ట్రంలో నేరుగా బీజేపీ రాజకీయాలు చేయడానికి అట్టే సమయం లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణలో గత టీడీపీ నాయకులంతా కారు పార్టీలో చేరి.. సీఎం కేసీఆర్‌కి కోటరీగా మారిపోయారు. కానీ తెలంగాణలో సైకిల్ పార్టీ కేడర్ మాత్రం ఏ మాత్రం చెక్కు చెదరకుండా.. కేసీపీ సిమెంట్‌తో కట్టిన నిర్మాణంలాగా చాలా స్ట్రాంగ్‌గా ఉందన్న సంగతి అందరికి తెలిసిందే.ఇప్పుడు ఆ క్యాడర్ బలంపైనే బీజేపీ ఆశలు పెంచుకుంటోంది. ఏపీలో చంద్రబాబుకు మద్దతు ఇస్తే.. ఆ ప్రభావం తెలంగాణలో తెలుగుదేశం క్యాడర్ బీజేపీకి అండగా నిలిచేలా చేస్తుందని కమలనాథులు భావిస్తున్నారు. అందుకే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ తెలుగుదేశం క్యాడర్ అండతో అధికారాన్ని చేజిక్కించుకోవాలన్న వ్యూహంతో ఉందని పరిశీలకులు అంటున్నారు. అందుకే తెలుగుదేశం పార్టీకి సానుకూలంగా వ్యవహరిస్తున్నారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఏపీలో తెలుగుదేశంతో మైత్రి ఉంటే తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి సహా కొన్ని జిల్లాలలో తెలుగుదేశం బలం తమకు తోడ్పడుతుందని కమలనాథులు భావిస్తున్నారని చెబుతున్నారు. తెలంగాణలో కేసీఆర్ అధికారానికి వచ్చే ఎన్నికలలో చెక్ పెట్టాలంటే చంద్రబాబు అండ అవసరమని బీజేపీ గుర్తించిందని అంటున్నారు.నాలుగేళ్ల తర్వాత చంద్రబాబుతో మోడీ తనంత తానుగా మాట కలపడాన్ని చూస్తుంటే తెలంగాణలో పాగాకు స్కెచ్ లో భాగమేనని విశ్లేషిస్తున్నారు.బీజేపీ స్కెచ్ లో భాగంగానే ఏపీలో తెలుగుదేశానికి సహకరిస్తే.. తెలంగాణలో కమలానికి సహకారం అందిస్తామని చెప్పడానికే చంద్రబాబు మళ్లీ హస్తిన పర్యటనకు బయలు దేరుతున్నారని పరిశీలకులు అంటున్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు.. మళ్లీ ఢిల్లీకి వెళ్లనున్నారు. వచ్చే వారంలో ఆయన ఢిల్లీకి పయనమవనున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఒకటి, రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉందని టీడీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా అపాయింట్‌మెంట్ కోసం చంద్రబాబు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.అయితే ఈ టూర్‌లో ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. చోటు చేసుకున్న పరిణామాలు.. విపరీతంగా అప్పులు చేయడం.. టీడీపీ నేతలపై అక్రమ కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడం.. దాడులకు దిగడం.. కేంద్ర పథకాలు.. తమ పథకాలంటూ జగన్ ప్రభుత్వం కలరింగ్ ఇవ్వడం తదితర అంశాలపై కేంద్రంలోని పెద్దలకు చంద్రబాబు ఫిర్యాదు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.ఈ నేపథ్యంలో ఈ మాసంలోనే చంద్రబాబు హస్తిన బాట పట్టే అవకాశం ఉందని తెలుగుదేశం వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. మోదీతో చంద్రబాబు భేటీ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసుకునే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అలాగే రానున్నది ఎన్నికల సీజన్.. దాంతో రాజకీయ సమీకరణాలు సైతం మారనున్నాయని వారు చెబుతున్నారు. మరోవైపు ఇటీవల ఢిల్లీలో మోదీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్‌లో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ నేషనల్ కమిటీ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సమావేశమనంతరం చంద్రబాబు, మోదీ.. కొద్దిసేపు మాట్లాడుకున్నారు. వీరిద్దరు కలిసి మాట్లాడుకోవడంపై తెలుగు రాష్ట్రాల్లోని మీడియా పలు కథనాలను ప్రచురించింది.

## ఉండవల్లి లో ఉద్రిక్తత

గుంటూరు ఉండవల్లిలో ఉద్రిక్తత నెలకొంది. ఇంటి మధ్యలో చర్చి ఏర్పాటు చేస్తున్నారని స్థానికులు అడ్డుకున్నారు. పాస్టర్ సురేష్ సోమవారం ఉదయం 4 గంటల నుంచి స్పీకర్లు ఏర్పాటు చేసి ప్రార్దనలు పెట్టించారు. మా ఇళ్ళ మధ్యలో అనుమతి లేకుండా చర్చి ఎలా ఏర్పాటు చేస్తారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసారు. చర్చి తొలగించాలని కోరుతూ ప్రసాద్ అనే వ్యక్తి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యయత్నం చేసాడు. స్థానికులు, పోలీసులు ప్రసాద్ ను అడ్డుకున్నారు.

## సచివాలయ ఉద్యోగుల సస్పెన్షన్ ఎత్తివేయాలి...

**సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్**

కడప విజయవాడ పట్టణంలో చెత్తపన్ను వసూలు చేయలేదని ఇద్దరు సచివాలయ ఉద్యోగులపై ఉన్నతాధికారులు చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులను ఎత్తివేయాలని సీపీఎం పార్టీ కడప నగర కార్యదర్శి రామమోహన్ ఆదివారం నాడు కడపలో విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 48, 57వ వార్డు సచివాలయాల్లో శానిటరీ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు చెన్నకృష్ణ, సలీమ్ బాష టార్గెట్ మేరకు చెత్తపన్ను వసూలు చేయడంలో విఫలం అయ్యారని విజయవాడ మున్సిపల్ కమిషనర్ తీసుకున్న నిర్ణయం సమంజసం కాదన్నారు. ఇద్దరి సస్పెన్షన్ వెంటనే అమల్లోకి వస్తుందని కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజలు పన్నులు కట్టక పోవడానికి సిబ్బంది ఎలా బాధ్యులు అవుతారని ఆయన ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రజల మీద చెత్త పన్ను పేరుతో వేస్తున్న భారాలను తక్షణమే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజానీకం కలుపుకొని పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

కడప, ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన "స్పందన" కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ , డిఆర్వో గంగాధర్ గౌడ్, స్పెషల్ కలెక్టర్ రామమోహన్, డ్వామ, డిఆర్డీఏ పీడిలు యదుభూషన్ రెడ్డి, పెద్దిరాజు, అనుడ విసి శ్రీలక్ష్మి ,..లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.

## కోసిగి పోలీసు స్టేషన్ మహిళా కానిస్టేబుల్ కు వీక్లీ బెస్ట్ పర్ఫార్మెన్స్ ప్రశంసాపత్రం అందజేసిన

కర్నూలుకోసిగి పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ఎమ్. సుకన్య ను వీక్లీ బెస్ట్ పర్ఫార్మెన్స్ కు ఎంపిక చేసి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్ధ్ కౌశల్ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రతిభ ను గుర్తించి , ప్రోత్సాహకంగా అవార్డులను అందజేస్తే వారిలో మరింత ఉత్సాహం పెరిగి, ఇంకా నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని అన్నారు. వారిని మరింత చైతన్యవంతుల్ని చేసే ఉద్దేశ్యంతో జిల్లాలో బెస్ట్ వీక్లీ పర్ఫార్మెన్స్ ప్రశంసా పత్రాలను పోలీసు సిబ్బందికి అందజేస్తున్నామని అన్నారు. సిసిటీఎన్ఎస్లో 77 కేసులను అప్లోడ్ చేయడంలో , కోసిగి పిఎస్ సర్కిల్లో గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శుల విధులను పర్యవేక్షించడంలో సమాచారం తీసుకొని, సకాలంలో ఉన్నతాధికారులకు తెలియజేయడంలో అంకితభావంతో చేసిన కృషికి జిల్లా ఎస్పీ అభినందించారు.

## డిసెంబర్ నాటికి వైసీపీ జాబితా రెడీ



విజయవాడ, ఆగస్టు 22, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ ప్రక్షాళన పేరుతో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఎసరు పెట్టేందుకే నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ రాష్ట్రంలో రెండో సారి అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని పదే పదే చెబుతున్న జగన్ అందుకు వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే పార్టీ టికెట్లు ఇస్తానని ఇప్పటికే కరాఖండీగా చెప్పేశారు.విజయం సాధించే అవకాశం ఉన్న వారికే పార్టీ టికెట్ ఇస్తానని చెప్పిన ఆయన ఆ దిశగా కసరత్తు మొదలు పెట్టేశారని అంటున్నారు. పని తీరు బాగా లేని ఎమ్మెల్యేలను అసలు పరిశీలనలోకే తీసుకునే అవకాశాలు లేవని స్పష్టమైన సంకేతాలు ఇచ్చేశారు. అయితే సిట్టింగ్ లు తమ పని తీరు మెరుగుపరుచుకోవడానికి ఓ ఆరు నెలలు సమయం కూడా ఇచ్చారు. అయితే ఆయన ఇప్పటికే సిట్టింగుల విషయంలో ఒక నిర్ణయానికి వచ్చేశారనీ, ఆరు నెలల సమయం అన్నది కేవలం ఎమ్మెల్యేలను స్వాంతన పరచడానికేననీ ఆయన తీసుకుంటున్న చర్యలు తేటతెల్లం చేస్తున్నాయి. తాడికొండ నియోజకవర్గానికి అదనపు సమన్వయ కర్తగా డొక్కా మాణిక్యవరప్రసాద్ ను నియమించడంతోనే జగన్ తన దృష్టిలో పనితీరు బాగా లేదనుకున్న సిట్టింగ్ లకు ప్రత్యామ్నాయాలను ఇప్పటి నుంచే అన్వేషిస్తున్న సంగతి స్పష్టమైందని పరిశీలకులు అంటున్నారు.తాడికొండ నియోజవకర్గానికి అదనపు సమన్వయ కర్తను నియమించడం ద్వారా సిట్టింగు ఎమ్మెల్యేలందరికీ స్పష్టమైన సంకేతాన్ని జగన్ పంపారని అంటున్నారు. తాడికొండ నియోజకవర్గానికి డొక్కా మాణిక్య వర ప్రసాద్ ను నియమించిన విధంగానే పని తీరు బాగాలేని పలు నియోజకవర్గాలకు కూడా ప్రత్యామ్నాయాలను జగన్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు చెబుతున్నారు. ఇటీవల వివాదాస్పద విడియో కారణంగా పార్టీ పరువును మంటగలిపిన హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ కు మరో సారి పోటీకి అవకాశం ఇచ్చేందుకు జగన్ సుముఖంగా లేరని పార్టీ వర్గాలే చెబుతున్నాయి.స్థానంలో ఉషశ్రీ చరణ్ ను రంగంలోనికి దింపే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక కల్యాణ దుర్గం నుంచి కాంగ్రెస్ నాయకుడు రఘువీరా రెడ్డి కుమార్తెకు అవకాశం ఇచ్చే ఆలోచనలో జగన్ ఉన్నట్లు చెబుతున్నారు. అలాగే మంగళగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి కూడా స్థాన చలనం తప్పదని చెబుతున్నారు. అలాగే మంత్రి అంబటి రాంబాబుకూ స్థానం మార్పు తప్పదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బాపట్ల ఎంపీ నందిగం సురేష్ ఎమ్మెల్యేగా పోటీచేయడానికి ఆసక్తి చూపిస్తున్న తరుణంలో ఆయన్ను వేమూరు నుంచి బరిలోకి దింపి మంత్రి మేరుగ నాగార్జునను బాపట్ల పార్లమెంటు నియోజక వర్గం నుంచి పోటీ చేయిస్తారని తెలుస్తోంది. అలాగే అంబటి రాంబాబును అవనిగడ్డ నుంచి రంగంలోనికి దింపాలని జగన్ యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.మెజారిటీ స్థానాల్లో పోటీచేసే అభ్యర్థుల జాబితాను డిసెంబరుకల్లా పూర్తిచేయాలనే ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి కసరత్తులు చేస్తున్నారని అంటున్నారు. మొత్తం మీద సిట్టింగ్ ల స్థానాల మార్పు పార్టీలో తీవ్ర అలజడికి, అసంతృప్తికి దారి తీసే అవకాశాలున్నాయని అంటున్నారు. తాడికొండ విషయంలో ఉండవల్లి శ్రీదేవి తన అనుచరులతో పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ హోంమంత్రి సుచరిత ఇంటి ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన విషయాన్ని వారీ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ సందర్భంగా పార్టీలో ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగసిన అసమ్మతి జ్వాలల మాదిరిగానే.. సిట్టింగుల విషయంలో ఒక సారి జగన్ తన నిర్ణయం ప్రకటించగానే పార్టీలో అసంతృప్తి మంటలు ఎగసి పడటం ఖాయమని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

## మహిళా హాస్టల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి

శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగు గంగకాలనీనందుఉన్న బీసీ మహిళలహాస్టల్ లో భోజన సదుపాయం సరిగ్గా లేదని, మంచినీటి వసతి లేదని, నేడోరేపో కూలిపోయే విధంగా హాస్టల్స్ బిల్డింగ్స్ ఉన్నాయి అంటూ విద్యార్థినిలు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే బీసీ హాస్టల్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హాస్టల్లోని భోజనశాలకు వెళ్లి భోజన వసతులు పరిశీలించారు. భోజనం వసతి సరిగ్గా లేకపోవడంతో హాస్టల్ వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఈటువంటి భోజనం పెట్టడం సమంజసమా అంటూ హాస్టల్ వార్డెన్ నిలదీశారు. హాస్టల్ పరిసరప్రాంతాలను పరిశీలించారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేకపోవడంతో అధికారులను పిలిపించి వెనువెంటనే హాస్టల్ పరిసరప్రాంతాల శుభ్రం చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు భోజనం వడ్డించడానికి వంట సామాగ్రిని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు తన సొంత నిధులతో తీసుకుని వచ్చి విద్యార్థులకు అందజేశారు.మరో మరు విద్యార్థినిలు ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ హాస్టల్ వార్డెన్ ను హెచ్చరించారు.

## మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు

నరసాపురం మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణం అంబేద్కర్ సెంటర్లో మెగాస్టార్ చిరంజీవి అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. అనంతరం బస్టాండ్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద అన్నదానం చేశారు. చాగంటి మురళి కృష్ణ ( చిన్న ) పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చాలా అందంగా ఉన్నారు మెగాస్టార్ అనేక సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు ఈ రోజున ఫ్యాన్స్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు చిరంజీవి చూపిన మార్గంలో అభిమానులందరూ నడుచుకోవడం కూడా మంచి పరిణామం అన్నారు. 2024లో పవన్ కళ్యాణ్ ని సీఎంగా చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయకులు చాగంటి మురళీకృష్ణ.నరసాపురం టౌన్ జనసేన అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు. మెగా ఫ్యాన్స్ నియోజకవర్గ ప్రెసిడెంట్ దివి సత్యన్. చిరంజీవి ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు కోపల్లి శ్రీనివాస్. మరియు మెగా అభిమానులు పాల్గొన్నారు.

## ఆ భేటీ పై కోడాలి నాని స్పందన

విజయవాడజూనియర్ ఎన్టీఆర్,కేంద్ర మంత్రి అతిషా భేటి పై వైస్సార్సీపీ మాజీ మంత్రి , ఎమ్మెల్యే కొడాలి నాని స్పందించారు. ప్రధాని మోడీ, అమిత్ షా ఉపయోగం లేకుంటే నిమిషం కూడా ఎవరితో మాట్లాడరని నాని అన్నారు. బీజేపీని విస్తరించేందుకే జూనియర్ ఎన్టీఆర్తో, అమిత్ షా సమావేశం అయ్యారని భావిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ మద్దతుతో బీజేపీని బలపరచుకోవడానికే కేంద్రమంత్రి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పాన్ ఇండియా స్టార్ అయిన జూనియర్ ఎన్టీఆర్తో బీజేపీ దేశవ్యాప్తంగా ప్రచారం చేయించే అవకాశం ఉందని అన్నారు. చంద్రబాబు తో ప్రయోజనం లేకే ఢిల్లీ వచ్చినా మోడీ, అమిత్ షా అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని కొడాలి నాని పేర్కొన్నారు.బీజేపీని విస్తరించేందుకే అమిత్ షా.. జూనియర్ ఎన్టీఆర్ను కలిశారని భావిస్తున్నట్లు చెప్పారు.

## ఉండవల్లికి ఇంటిసెగ... మాములుగా లేదుగా

గుంటూరు, ఆగస్టు 22,గుంటూరు జిల్లా తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి. 2019లో గెలిచిన దగ్గర నుంచి వివాదాలతో వార్తల్లో వ్యక్తిగా మారారు. గెలిచీ గెలవగానే నియోజకవర్గంలో వివాదాలకు.. గ్రూపు రాజకీయాలకు కేంద్ర బిందువయ్యారని ప్రచారం జరుగుతున్నా దానికి అడ్డుకట్ట వేయలేకపోయారు. దీంతో నియోజకవర్గంలో కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా గ్రూపులు కట్టారు. కనీసం గడప గడపకు కూడా రావద్దు అంటూ శ్రీదేవిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. చివరకు ఎమ్మెల్యే నియోజకవర్గానికి దూరం అయ్యారనే ప్రచారం తాడికొండలో ఉంది. పైపెచ్చు పేకాట శిబిరాలు, అక్రమ ఇసుక వ్యవహారాలు, బాపట్ల ఎంపీతో ఉన్న వివాదాలతో ఉండవల్లి శ్రీదేవి వివాదాల ఎమ్మెల్యేగా మార్చేశాయి.వివాదాలతో సహజంగానే అధిష్ఠానానికి దూరమయ్యారు శ్రీదేవి. తాడికొండలో కొంతమంది వైసీపీ నేతలు అధిష్ఠానం దగ్గరకు వెళ్లి ఎమ్మెల్యేను మార్చాలని.. సమన్వయ కర్తను నియమించాలని డిమాండ్ చేశారు. అధిష్ఠానం కూడా ఇప్పుడు కార్యకర్తల డిమాండ్‌ను నెరవేరుస్తున్నట్టు సంకేతాలు కనిపిస్తున్నాయి. తాజాగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను అదనపు సమన్వయకర్తగా తాడికొండ నియోజకవర్గానికి నియమించింది. దీంతో హైకమాండ్ శ్రీదేవికి చెక్ పెట్టనుందనే ప్రచారం ఊపందుకుంది.అదనపు సమన్వయకర్తను నియమించిన కొద్దిసేపటికే శ్రీదేవి స్వయంగా రంగంలోకి దిగారు. ఆందోళన చేయడంతోపాటు తన అనుచరులతో కలిసి జిల్లా వైసీపీ ప్రెసిడెంట్ సుచరిత ఇంటికికి వెళ్లి ధర్నా చేశారు. అంతటితో ఆగకుండా చోటామోటా నేతలతో అధిష్ఠానానికి అల్టిమేటం జారీ చేసే వరకు శ్రీదేవి అనుచరులు వెళ్లారు. ఈ ఆందోళన వెనక శ్రీదేవి ఉన్నారనే అనుమానాలు తాడికొండలో షికారు చేస్తున్నాయి. శ్రీదేవి అనుచరుల పేరుతో కొంతమంది చేస్తున్న ఆందోళనలు ఆపాలని పార్టీలో సీనియర్లు ఇప్పటికే వార్నింగ్ ఇచ్చారట. పార్టీ లైను దాటి మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కొంతమంది నేతలకు చెప్పడంతో చోటా నాయకులు డైలమాలో పడ్డట్టుగా తెలుస్తుంది. నియోజకవర్గంలో కార్యకర్తలను, నాయకులను సమన్వయ పరిచేందుకు సీనియర్ నేతను అదనపు సమన్వయకర్తగా నియమిస్తే ఇలా గందరగోళం చేయటం ఏంటని అధిష్ఠానం సీరియస్‌గా ఉందట. అందుకే శ్రీదేవి విషయంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనే చర్చ జరుగుతోంది.చర్చ ప్రకారం వైసీపీలో ఇక శ్రీదేవి ఆట ముగిసినట్టేనని, రాబోయే ఎన్నికల కోసం గెలుపు గుర్రాలను అధిష్టానం ఎంపిక చేసుకుంటుందని, అది తాడికొండ నుంచే ప్రారంభించిందని ప్రచారం జరుగుతుంది. రాజధాని ప్రాంతం కావడంతో ఇక్కడ గెలిచి తీరాలని వైసీపీ పట్టుదలతో ఉంది. కార్యకర్తలతో.. ద్వితీయ శ్రేణి నాయకులతో సరైన సంబంధాలు లేని ఉండవల్లి శ్రీదేవిని కొనసాగిస్తే పార్టీకి నష్టమని వైసిపి పెద్దలు భావించారట. ఆ కారణంగానే ఉండవల్లి శ్రీదేవికి ప్రత్యామ్నాయంగా డొక్కా మాణిక్య వరప్రసాద్‌ను సమన్వయకర్తగా నియమించిందనేది పార్టీ నేతలలో జరుగుతున్న చర్చ. డొక్కా 2004, 2009 ఎన్నికల్లో రెండుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో మంత్రి అయ్యారు. రాష్ట్ర విభజన తర్వాత టీడీపీలో చేరారు. తర్వాత మళ్లీ వైసీపీలో చేరి ఎమ్మెల్సీ అయ్యారు. ఇప్పుడు శ్రీదేవి వివాదాల స్పీడ్‌కు బ్రేక్ వేయడానికే డొక్కాను అదనపు సమన్వయ కర్తను నియమించారా? శ్రీదేవి వన్‌టైమ్ ఎమ్మెల్యేగా మిగిలిపోతారా? అనేది స్పష్టత రావాల్సి ఉంది. మరి.. తాడికొండలో రానున్న రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.

## ప్రజలందరికీ నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించాలి

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష చేతుల మీదుగా హాస్పిటల్ ప్రారంభం**

కడప మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్యోగ విషయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ,ప్రజలందరికీ నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. బి అంజాద్ బాషా అన్నారు.ఆదివారం నగరంలోని మారుతి నగర్ లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన విద్యా సాగర్ హాస్పిటల్ ను నగర మేయర్ కె. సురేష్ బాబుతో కలసిరాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ....ఎముకలు ,కీళ్ల నొప్పులకు నిపుణులు డా. విద్యా సాగర్ నగరంలోని ప్రజలకు సేవలందించాలన్న ఉద్దేశ్యం తో అధునాతన హస్పిటల్ ను నేడు ప్రారంబించడం మంచి విషయం అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు సేవ చేయడం హర్షించ దగ్గ విషయం అన్నారు. ఆర్థరైటీస్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారికి అధునాతన పరికరాలతో వైద్య సేవలు అందజేయడం అభినందనీయమని అన్నారు.అలాగే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మరింత ప్రాధాన్యత కల్పించి ఆరోగ్యశ్రీకి పెద్దపీట వేస్తూ 1000 రూ దాటిన ప్రతి ఒక్కరికీ,అలాగే దాదాపుగా 2600 పైగా సేవలను, ఆరోగ్యశ్రీ పథకం కిందకి చేర్చారన్నారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ఇలాంటి ముఖ్యమంత్రి కలకాలం ఉండాలని ప్రజలు ఆశీస్సులు అందించాలన్నారు.అనంతరం స్నాక్ సిటీ కేఫ్ ను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, విద్యాసాగర్ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులు సిద్ధం

ఆత్మకూరు రానున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణనాధుల విగ్రహాలు సిద్ధమవుతున్నాయి. ఈసారి వరుణుడి కరుణతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసి పంటలు ఆశాజనకంగా ఉండటంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు వినాయక చవితిని సంబరంగా జరుపుకునే ఎందుకు పోటీ పడుతున్నారు. దీనికితోడు రెండేళ్లుగా కరోనా ఆంక్షలతో వినాయక చవితి ఆర్భాటంగా జరగలేదు ఈ ఏడాది వేడుకలను వైభవంగా జరిపేందుకు నిర్వాహకులు ఆసక్తి చూపుతున్నారు. వినాయక విగ్రహాలకు మంచి గిరాకీ ఉంటుందని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఆత్మకూరు ప్రాంతం వారు ఒకప్పుడు వినాయక విగ్రహాలను కొనుగోలు చేయాలంటే కర్నూల్, నంద్యాల, హైదరాబాద్, లాంటి ప్రదేశాలకు వెళ్లాల్సి వచ్చేది. కొన్నేళ్లుగా ఇక్కడే తయారు చేయడంతో విగ్రహాల వ్యాపారానికి గిరాకీ పెరిగింది. పట్టణంలోని అమ్మవారి శాల, తోట గిరి, అర్బన్ కాలనీ, తదితర ప్రధాన మంటపాల నిర్వాహకులు కర్నూల్, హైదరాబాద్ ,వెళ్లి భారీ విగ్రహాలు తీసుకొస్తారు. సాధారణ ఎత్తులో ఉండే విగ్రహాలు ఇక్కడే అందుబాటులో ఉన్నాయి. కరివేన రస్తా లో ఓ రియల్ వెంచర్ ప్రదేశంలో విగ్రహాలను తీర్చిదిద్ది అమ్మకాలకు సిద్ధంగా ఉంచారు. పట్టణంలోని పలు మంటపాలతో పాటు వెలుగోడు ,కొత్తపల్లి, పాములపాడు, మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసే విగ్రహాలను ఇక్కడే కొనుగోలు చేస్తున్నారు.

# ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున జిల్లాకు రూ. 130 కోట్లు మంజూరు



**గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి ఈ నిధులు ఖర్చు చేయాలి**
**హైకోర్టు కేసులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలిస్పందన అర్జీలు రీఓపెన్ కాకూడదు**
**జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు**

కర్నూలు,ఆగస్టు 22 : ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున జిల్లాకు రూ. 130 కోట్లు మంజూరు అయ్యాయని, గడప గడపకు మన ప్రభుత్వంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి ఈ నిధులను ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు ఎంపీడీఓ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో ప్రజల నుండి కలెక్టర్ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగా మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేల దృష్టికి వచ్చిన సమస్యలకు సంబంధించిన పనులను ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు .ఈ వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు .ఏపీ ఆన్లైన్ లీగల్ కేస్ కోర్టు మేనేజ్మెంట్ సిస్టం లో భాగంగా కోర్ట్ కేసుల నిర్వహణ ఆన్లైన్ అయిందన్నారు..హైకోర్టు కేసులకు సంబంధించి ఒఖబూఓ ద్వారా కేసుల వివరాలను సంబంధిత జిల్లా అధికారుల లాగిన్ లకు పంపడం జరుగుతోందని, ఆయా శాఖల అధికారులు ఈ వివరాలపై వెంటనే స్పందించి తదుపరి చర్య తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..కేసు రిజిస్టర్ అయిన వెంటనే రిమార్కులు పంపితే, తొలి దశలోనే కేసు పై వాదనలు జరిగి కొట్టి వేసే అవకాశం ఉంటుందన్నారు..కంటెంప్ట్ ఆర్డర్స్ రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు..ఫైనల్ ఆర్డర్స్ ను అమలు చేయలేని పరిస్థితుల్లో ఉంటే తగిన నివేదికలతో వెంటనే అప్పీల్ కు వెళ్ళా లని సూచించారు.సచివాలయాల్లో సర్వీసులు పెరిగేలా జిల్లా, మండల స్థాయి అధికారులు తనిఖీలు చేయాలని, అయితే ఆ తనిఖీలు మొక్కుబడిగా ఉండకూడదని, లోతుగా తనిఖీలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందుకు సంబంధించి ఒక యాప్ రూపొందించడం జరుగుతోందని, ఇందులో తనిఖీ వివరాలు నమోదు చేయాలని సూచించారు..స్పందన అర్జీలు రీఓపెన్ కాకూడదని కలెక్టర్ ఆదేశించారు.. ఒకే ఆఫీసు నుంచి రెండు దరఖాస్తులు రీఓపెన్ అయితే సదరు అధికారులను కలెక్టరేట్ కు పిలిపించాలని కలెక్టర్ ఆదేశించారు..కన్సిస్టెంట్ రిథంస్ యాప్ లో ఏఎన్ఎం,ఇంజనీరింగ్ అసిస్టెంట్,మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్ల చే పాఠశాలల తనిఖీ పక్కాగా జరిగేలా ఓఇూ లు, ఎంపిడిఓ లతో సమావేశాలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈవో నాసర రెడ్డి ని ఆదేశించారు..70 సచివాలయాల్లో ఈ -శ్రమ్ రిజిస్ట్రేషన్ జీరోగా ఉందని, ఈ రోజు సాయంత్రానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పై చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎంపీడీవో లను జి కలెక్టర్ ఆదేశించారు..ఓటర్ జాబితా కి సంబంధించి ఫామ్ -6ః వివరాల సేకరణ లో వెనుకబడి ఉన్నామని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఓటర్ ముందుకొస్తేనే ఆధార్ లింక్ చేసేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో నిర్దేశించిన 13 పత్రాల్లో ఏదో ఒక గుర్తింపు కార్డు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రక్రియ పై తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎలక్షన్స్ కు సంబంధించిన పనులను ఆయా డిజిగ్నేటెడ్ ఆఫీసర్స్ తోనే చేయించాలని కలెక్టర్ ఆదేశించారు..

# కర్నూలు నగరంలో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు, విస్తృతంగా పర్యటించిన జిల్లా ఎస్పీ



**గస్తీ సిబ్బంది పనితీరును ఆరా తీసిన కర్నూలు జిల్లా ఎస్పీసిద్దార్థ్ కౌశల్ ఐపియస్**
**నేర నివారణే లక్ష్యంగా పని చేయాలి.**
**రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారించాలి**
**గస్తీని ముమ్మరం చేయాలి**

కర్నూలు ఆగస్టు 22 -: ఆదివారం అర్ధరాత్రి నగరంలోని పలు పోలీసు స్టేషన్ల పరిధులలో కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్ ఆకస్మిక తనిఖీలు చేపట్టి విస్తృతంగా పర్యటించారు. కర్నూలు రెండవ పట్టణ పోలీసుస్టేషన్ , కర్నూలు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధులలోని జోహారాపురం, అమ్మవారి శాల, జమ్మిచెట్టు, రాంబోట్ల దేవాలయం, గని గల్లీ, ఉస్మానియ కాలేజ్, మాసుమ్ భాషా దర్గా, కోత్తపేట, చిల్డ్రన్స్ పార్క్,బాలజీ హాస్పిటల్, స్టేట్ బ్యాంక్ సర్కిల్, అబ్దల్లా ఖా న్ ఎస్టేట్, రైల్వేస్టేషన్, అశోక్ నగర్, సాయిబాబా గేరి, వడ్డేగేరి , పూలబజార్ లలో జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. నేరాల నివారణకు రాత్రి పూట గస్తీ విధుల్లో అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. సాయంత్రం 7 గంటల నుండి అర్ధరాత్రి దాటిన తర్వాత 1 గంట వరకు పట్టణంలో చురుగ్గా గస్తీ నిర్వహించాలన్నారు. ఏక్కడైనా మందుబాబులు రాత్రి 10 తర్వాత బహిరంగంగా మద్యం సేవిస్తూ తిరిగే వారి పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో అత్యవసర సమయాల్లో కూడా మహిళలు ఒంటరిగా వెళ్లే విధంగా భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. దిశ యాప్ కు వస్తున్న ఫిర్యాదుల ఫోన్స్ కాల్స్ పట్ల ఏంత సమయంలో స్పందిస్తున్నారనే విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కర్నూలు ఒన్ టౌన్ లోని పూల బజారులో సిసి కెమెరాల పనితీరును , నిమజ్జనానికి తీసుకువేళ్ళే వినాయక విగ్రహాల ఊరేగింపు ప్రాంతాలను కూడా పరిశీలన చేశారు. సిబ్బందితో రాత్రి గస్తీ గురించి మాట్లాడి వారి యొక్క సమస్యల గురించి ఆరా తీశారు.రాత్రి గస్తీని ముమ్మరం చేస్తూ, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను తనిఖీలు చేయాలని, విధి నిర్వహణలో సిబ్బంది క్రమశిక్షణతో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు .జిల్లా ఎస్పీ తో పాటు కర్నూలు త్రీ టౌన్ సిఐ తబ్రేజ్ , కర్నూలు టు టౌన్ సిఐ శ్రీనివాసులు ఉన్నారు.

# పెద్దహుల్తి లో హత్యా యత్నానికి గురైన దళిత గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన కెవిపియస్, ప్రజాసంఘాల నాయకులు




కర్నూలు , పత్తికొండ మండలం పెద్దహుల్తి గ్రామంలో హత్యాయత్నానికి గురైన దళితుడైన గోపాల్ కుటుంబాన్ని కేవీపీఎస్ మరియు ప్రజాసంఘాల నాయకులు పరామర్శించి వారి ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు.సోమవారం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి ఎస్ రాధాకృష్ణ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వి నారాయణ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మాసూమ్ భాష, కేవీపీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు యం పరమేష్, గిత్తరి రమేష్ లు హత్యాయత్నానికి గురైన దళితుడైన గోపాల్ కుటుంబ సభ్యులైన హరి, సరస్వతి, కమల, లక్ష్మి, శ్రీరాములు, సుదర్శన్ ల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు.శనివారం ఉదయం గోపాల్ తన పంట పొలానికి రస్తాలో నడుచుకొని పోతుండగా నా పొలం గట్టు వెంట ఎట్లా పోతావు అని, కులం పేరుతో దూషిస్తూ తన వద్ద ఉన్న కత్తితో తలపై నరకడంతో పాటు, పక్క పొలం నుండి పరిగెత్తుకుని వస్తున్న హరి, సరస్వతి లను కూడా కొడకా మిమ్మల్ని కూడా నరికి చంపి తీరుతాను మాముందే పొలాలు వేసుకొని బాగా బతుకుతారా, రాస్తా ఉందని మా చేను దగ్గర్నుండే వస్తారా అంటూ కులం పేరుతో నోటితో చెప్పలేని విధంగా దుషించాడని చెప్పారన్నారు.

# టంగుటూరి ప్రకాశం పంతులుగారి 150వ జయంతి కార్యక్రమము

కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీకార్యాలయం కళా వెంకట్రావ్ భవనం కర్నూలు నందు రేపు 23:08:22 వ తేది మంగళవారం ఉదయం 10 గం"కు ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతి× కార్యక్రమము జరుగును. ఈ కార్య క్రమమునకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం సుధాకర్ బాబు అధ్యక్షత వహించెదరు. ముందుగా పార్టీ కార్యాలయం నందలి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరుగును. ఈ కార్యక్రమమునకు కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంస్థల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.

# అప్పట్లో ఎన్టీఆర్ .. ఏఎన్నార్ ల మధ్య విబేధాలకు అదే కారణమా?



తెలుగు సినిమా మూకీల నుంచి టాకీలలో పడి పరుగు అందుకుంటూ ఉండగా ఎన్టీ రామారావు – ఏఎన్నార్ ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. అంతకుముందు ఆ తరువాత కూడా చాలామంది నటీనటులు తెలుగు తెరపై తమదైన ప్రత్యేకతను చాటుకున్నారు.కానీ తెలుగు సినిమా చరిత్రను గురించి చెప్పుకోవాలంటే ఎన్టీఆర్ – ఏఎన్నార్ పేర్లను ప్రధానంగా ప్రస్తావించక తప్పదు. తెలుగు సినిమా కీలకమైన మలుపు తిరగడానికీ వారు కారకులయ్యారు. తమదైన ముద్రను ప్రేక్షకుల హృదయాలలో బలంగా వేయగలిగారు.నటనలో ఎవరి శైలి వారిది .. ఎవరి ప్రత్యేకత వారిది. ఇద్దరి మధ్య గట్టిపోటి ఉండేది .. అది ఆరోగ్యకరమైనదిగా ఉండేది. అందువల్లనే ఇద్దరూ కలిసి 15 సినిమాలలో నటించారు. ఆ సినిమాలలో ఎవరు గొప్పగా చేశారు అనే చర్చలు ఎప్పుడూ తలెత్తలేదు. ఎందుకంటే ఎవరికి తగిన పాత్రలు వారు పోషించేవారు. అలాంటి పరిస్థితుల్లోనే ఒకసారి తన సినిమాలో కృష్ణుడి రోల్ చేయావలసిందిగా ఏఎన్నార్ ను ఎన్టీఆర్ అడిగారట. ఆల్రెడీ ఆ తరహా పాత్రలలో ఎన్టీఆర్ ఫేమస్ కనుక తాను చేయనని అన్నారట ఏఎన్నార్.ఈ విషయంలోనే ఇద్దరి మధ్య కొంతకాలం మనస్పర్థలు నడిచాయనీ ఆ సమయంలో వాళ్లిద్దరూ మల్టీస్టారర్ సినిమాలు కూడా చేయలేదనే టాక్ ఉంది. ఆ సమయంలో వాళ్లతో కలిసి పనిచేసేవారు కొంత ఇబ్బందిపడినట్టుగా కూడా చెప్పుకుంటారు.అలాంటి సమయంలో తాను కూడా ఇద్దరి సినిమాలకి పనిచేశానని ఆ మధ్య సినారె చెప్పారు. సి. నారాయణ రెడ్డిని 'గులేబకావళి కథ' సినిమాతో తెలుగు సినిమాకి ఎన్టీఆర్ పరిచయం చేశారు. అది తన మొదటి సినిమా కనుక అన్ని పాటలను తనతో మాత్రమే రాయించాలనే సినారె షరతుకి ఒప్పుకుని మరీ ఎన్టీఆర్ ఆయనను రంగంలోకి దింపారు.'గులే బకావళి' సినిమాకి 10 రోజుల్లో 10 పాటలు రాసిన సినారె ఎన్టీఆర్ ప్రశంసలను అందుకున్నారు. అదే సమయంలో ఏఎన్నార్ హీరోగా రూపొందుతున్న 'ఇద్దరు మిత్రులు' సినిమాలో ఒక పాట రాయాలని దుక్కిపాటి మధుసూదనరావు అడిగితే ఒకవేళ ఈ సినిమా ముందుగా విడుదలైతే సింగిల్ కార్డు కోసం తాను పడిన శ్రమకి అర్థం లేకుండా పోతుందని సినారె అన్నారట. ఎన్టీఆర్ – ఏఎన్నార్ మధ్య విభేదాలు నడుస్తున్న సమయంలోను ఇద్దరి సినిమాలకు కలిసి పనిచేయడం సినారె గొప్పతనం. వాళ్లిద్దరినీ మెప్పిస్తూ రావడం తన వ్యక్తిత్వం వలన సాధ్యమైందని ఆయన చెప్పడం విశేషం.

# ఈ అమ్మడు హీరోయిన్ కాకుంటే ఏమయ్యేదో తెలుసా..!




ఆర్ ఎక్స్ 100 సినిమాతో హీరోయిన్ గా మంచి పేరు దక్కించుకున్న ముద్దుగుమ్మ పాయల్ రాజ్ పూత్. ఈ అమ్మడు ప్రస్తుతం తెలుగు లో వరుసగా సినిమాలు చేస్తూ వస్తోంది. కేవలం హీరోయిన్ గా మాత్రమే కాకుండా ఐటెం సాంగ్స్ తో నూ ఈ అమ్మడు అదరగొట్టేసింది. నటిగా ఈ అమ్మడు మొదటి సినిమాతోనే నిరూపించుకున్న పాయల్ తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా సందడి చేస్తోంది.సినిమాల్లో మాత్రమే కాకుండా వెబ్ సిరీస్ ల్లో మరియు వెబ్ మూవీస్ లో కూడా నటిస్తున్న ఈమె నటిగా కెరీర్ మొదలు పెట్టక ముందు ఏం చేసేది అనే విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. హీరోయిన్ గా అవకాశాలు వస్తున్న సమయంలో జర్నలిజంలో డిగ్రీని పాయల్ రాజ్ పూత్ చదువుతుందట. ఆ సమయం లోనే టీవీ యాంకరింగ్ పై కూడా ఆమె పట్టు సాధించినట్లుగా తెలుస్తోంది.పాయల్ రాజ్ పూత్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను ఒక వేళ హీరోయిన్ గా మారి ఉండక పోతే తప్పకుండా న్యూస్ యాంకర్ గా మారేదాన్ని.. తనకు న్యూస్ అంటే అభిరుచి ఉంది. అందుకే జర్నలిజం లో డిగ్రీ చేశానంటూ చెప్పుకొచ్చింది. న్యూస్ యాంకర్ గా ప్రముఖ ఛానల్ లో ఉద్యోగం చేసేదాన్ని అంటూ పాయల్ పేర్కొంది.హీరోయిన్ గా ప్రస్తుతం వరుసగా సినిమాల్లో నటిస్తున్న ఈ అమ్మడు భవిష్యత్తులో మళ్లీ అటు వైపు ఏమైనా వెళ్లే అవకాశం ఉందా అంటే ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని.. ఒకవేళ హీరోయిన్ అవ్వకుంటేనే తాను న్యూస్ యాంకర్ గా మారే దాన్ని అంటూ చెప్పుకొచ్చింది.తాజాగా ఈ అమ్మడు మంచు విష్ణు తో నటించిన సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అయ్యింది. మరో వైపు ఈమె ఆది సాయి కుమార్ తో కలిసి ఒక సినిమా లో నటిస్తోంది. ఆ సినిమా కూడా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# గిల్డ్ కొత్త రూల్.. ఇరకాటంలో క్యారెక్టర్ ఆర్టిస్ట్!




టాలీవుడ్ కరోనా తరువాత తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొంటోందని ప్రేక్షకుల మైండ్ సెట్ లోనూ విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఓటీటీల కారణంగా కంటెంట్ వున్న సినిమాలకే వస్తున్నారని అదే కంటెంట్ లేని సినిమాలని పెద్దగా పట్టించుకోవడం లేదని అంతే కాకుండా నిర్మాణ వ్యయం కూడా భారీగా పెరిగిపోయిందని స్టార్ హీరోలు క్యారెక్టర్ ఆర్టిస్ట్ ల పారితోషికాలు భారీగా పెరిగిపోయాయని ఈ సమస్యలు కొలిక్కి రావాలంటే షూటింగ్ బంద్ ఒక్కటే మార్గమని ఆగస్టు 1 నుంచి బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.దీంతో ఆగస్టు 1 నుంచి టాలీవుడ్ లో ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్మాతల మండలి సారధ్యంలో నిరవధికంగా షూటింగ్ ల బంద్ జరుగుతోంది. ఈ శుక్రవారానికి 19 రోజులు పూర్తయింది. ఈ నేపథ్యంలో ప్రొడ్యూసర్స్ కీలక సమస్యలపై గత కొన్ని రోజులుగా వరుస భేటీలు జరుపుతున్నారు. నిర్మాణ వ్యయాన్ని తగ్గించుకుని ప్రేక్షకుల్ని తిరిగి థియేటర్లకు రప్పించడానికి ప్రయత్నాలు మొదలు పెట్టింది. తాజాగా కీలక అంశాలపై భేటీ అయినా నిర్మాతల మండలి గురువారం కీలక విషయాల్ని వెల్లడించిన విషయం తెలిసిందే.ఎనిమిది వారాల తరువాతే ఏ సినిమా అయినా ఓటీటీలో విడుదలవుతుందని ప్రకటించింది. అంతే కాకుండా థియేటర్లలో మల్టీప్లెక్స్ లలో ప్రేక్షకులకు అందు బాటు ధరల్లో ఫుడ్ డ్రింగ్స్ వుండేలా చర్యలు తీసుకున్నామని ఇందుకు థియేటర్ మల్టీప్లెక్స్ ల యాజమాన్యాలు సానుకూలంగా స్పందించాయని తెలిపారు. ఇక కీలకంగా నిలిచిన పారితోషికాలపై కూడా దృష్టి పెట్టింది. స్టార్ హీరోల రెమ్యునరేషన్ లతో పాటు క్యారెక్టర్ ఆర్టిస్ట్ ల పారితోషికాలు వారి సిబ్బంది బేటాలు ఫుడ్ వెహికిల్ రోజు వారీ వేతనాల విషయంలోనూ ఓ ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చారట.ఆర్టిస్ట్ లతో నిర్మాతలే నేరుగా పారితోషికాల గురించి చర్చించడం మధ్య వర్తి వ్యవస్థని రద్దుచేయడం ఇక ఆర్టిస్ట్ ల రెమ్యునరేషన్ లోనే తన వ్యక్తిగత సిబ్బందికిగానీ బయటి ఫుడ్ కి కానీ వారే చెల్లించుకోవాలట. షూటింగ్ కి కారు కూడా సొంత ఖర్చులే పెట్టుకోవాలని కఠిన నబంధనలు పెట్టడం ఇప్పుడు ఓ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కు ఇబ్బందిగా మారినట్టు తెలుస్తోంది. తనకున్న డిమాండ్ ని బట్టి సదరు క్యారెక్టర్ ఆర్టిస్ట్ అందినంత భారీగా రోజు వారి ఇవ్వాలని గత కొంత కాలంగా డియాండ్ చేస్తున్నారట.

# భారత్‌తో తొలి మ్యాచ్.. ఆఫ్రిది స్థానంలో పాక్ యువ పేసర్!




ఆసియాకప్-2022కు పాకిస్తాన్ స్టార్ పేసర్ షాహీన్ షా అఫ్రిది గాయం కారణంగా దూరమైన సంగతి తెలిసిందే. దీంతో షాహీన్ స్థానంలో ఆ జట్టు యువ పేసర్ మహ్మద్ హస్నైన్‌ను పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ ఎంపిక చేసింది. హస్నైన్ 2019లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే మ్యాచ్‌లో పాక్ తరపున అంతర్జాతీయ అరంగేట్రం చేసాడు.ఇప్పటి వరకు తన కెరీర్‌లో ఎనిమిది వన్డేలు, 18 టీ20 మ్యాచ్‌లు పాక్ హస్నైన్ తరపున ఆడాడు. అతడు ఇప్పటి వరకు వన్డేల్లో 18 వికెట్లు, టీ20ల్లో 17 వికెట్లు సాధించాడు. మహ్మద్ హస్నైన్ ప్రస్తుతం ఇంగ్లండ్ వేదికగా జరుగుతోన్న ది హండ్రెడ్ లీగ్‌లో ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టులో భాగంగా ఉన్నాడు.ఇక పాకిస్తాన్ క్రికెట్ బోర్డు నుంచి పిలుపు రావడంతో త్వరలోనే అతడు జట్టుతో చేరే అవకాశం ఉంది. కాగా ఆసియాకప్-2022 యూఏఈ వేదికగా ఆగస్టు 27 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో పాకిస్తాన్ తమ తొలి మ్యాచ్‌లో ఆగస్టు 28న భారత్‌తో తలపడనుంది.

ఆసియా కప్‌కు పాక్ జట్టు

బాబర్ ఆజం (కెప్టెన్), షాదాబ్ ఖాన్ (వైస్ కెప్టెన్), ఆసిఫ్ అలీ, ఫఖర్ జమాన్, హైదర్ అలీ, హరీస్ రవూఫ్, ఇఫ్తీకర్ అహ్మద్, ఖుష్దిల్ షా, మహ్మద్ నవాజ్, మహ్మద్ రిజ్వాన్, మహ్మద్ వసీం జూనియర్, నసీమ్ షా, మహ్మద్ హస్నైన్, షాహనావాజ్ అఫ్రిది దహానీ ఉస్మాన్ ఖదీర్

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190